Follow: @ANNTELUGU

ANN తెలుగు

23-08-2025

# మహా పత్రిక

శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 260 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## విశ్వంభరుడికి శుభాకాంక్షల వెల్లువ

మెగా 70 తెలుగురాష్ట్రాల్లో ధూంధాం వేడుకలు

సీఎంలు చంద్రబాబు, రేవంత్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ శుభాకాంక్షలు

డిప్యూటీ సీఎం పవన్, లోకేష్ సహా ప్రముఖుల శుభాకాంక్షలు

ప్రత్యేక కథనం 4లో


టాప్ న్యూస్



### సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని

- రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక

03



### కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే..

- మంత్రిగా చేసినా కేటీఆర్‌కు పొలిటికల్ మెచ్యూరిటీ రాలే
- మీరంతా సోనియా ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా?
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫైర్

02



### ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా కొరత

- రైతులకు సరిపడే యూరియా వారం రోజుల్లో అందిస్తాం
- కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను వాళ్లు ఎలా ఖర్చు చేస్తారు?
- చెప్పులను లైన్‌లో పెట్టి తక్కువ స్థాయి రాజకీయాలు చేస్తున్నారు
- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

03

SRI GOLD
TRUSTED GOLD BUYERS

**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,00,530 |
| 22 క్యారెట్ | 92,150 |
| సిల్వర్ (కేజీ) | 1,18,000 |

### క్యూ లైన్లు ఉండొద్దు

- చెప్పులు పెట్టించి ప్రభుత్వాన్ని బద్నాం చేయిస్తున్నారు
- డిమాండ్ ఎక్కువ ఉన్న జిల్లాలకు యూరియా
- అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు
- యూరియా కొరతపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి తుమ్మల ఫోన్

02

**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ | 81,306.85 |
| నిఫ్టీ | 24,870.10 |

**ఈరోజు చికెన్ ధరలు**

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 180 | 220 | 230 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

**ఈరోజు గుడ్డు ధరలు**

ఎన్ఈసీసీ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4.95 | 148.5 |

హోల్ సేల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4.95 | 148.5 |

రిటైల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 5.14 | 157.41 |



# రేవంత్ ట్రెండ్ సెట్టర్

## ఇరవై మాసాల్లో అరవై పథకాలు

మహిళలకు ఫ్రీ బస్ సక్సెస్..

ఉద్యోగ నియామకాల్లో బెటర్

కులగణనతో సామాజిక న్యాయం

సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళతో కొత్త కాంతులు

రైతు భరోసా.. రుణమాఫీతో ఆసరా

ఇబ్బందులెన్నున్నా.. ముందడుగే

(కంది రామచంద్రారెడ్డి)

మహా : రాజకీయాల్లో ఎవరి పంథా వారిదే. ప్రభుత్వ పాలనలోనూ ఒక్కో నాయకుడిది ఒక్కో శైలి. వైఎస్సార్, చంద్రబాబుది వేర్వేరు శైలులు. కేసీఆర్, జగన్ శైలులూ ఒక్కటి కాదు. ఈ జనరేషన్ సీఎం లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది సెపరేట్ స్టైల్. సింపుల్ గా ప్రజలకు ఏం కావాలో.. తెలుసుకుంటూ ఆడంబరాలకు వెళ్ళకుండా సొంత ఇంటినుండే పాలన అందిస్తున్నారు. ఇరవై మాసాల్లో అరవైకి పైగా కార్యక్రమాలను పట్టాలెక్కించి, సీఎంగా పరిపాలించడం.. రాజ్యాన్ని చక్కదిద్దడం ఇంత సింపుల్‌ా అనిపిస్తున్నారు. మనలో ఒకడిగా మమేకమవుతా, ప్రతిపక్షంలో ఉన్న ఫైటర్ ను పక్కనబెట్టి పాలకుడిగా, విజనరీగా తనదైన ప్రత్యేక ముద్ర వేస్తున్నారు. అధికారంలోకి రాగానే తనను వేధించిన ప్రత్యర్థుల పనిపడతారని ఆశించిన వారి అంచనాలు పటాపంచలు చేస్తూ.. వ్యూహాత్మకంగా భవిష్యత్తును నిర్మిస్తున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన, గాంధీ సరోవర్ లాంటి భారీ ప్రాజెక్టులకు ప్రణాళికలు రూపొందిస్తూనే, సంక్షేమాన్ని ప్రతీ గడపకు చేర్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. మొదట్లో దూకుడుకు కేరాఫ్ గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇపుడు సింపుల్ గా సైలెంట్ గా అన్నీ చక్కబెడుతున్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సన్నబియ్యం కార్యక్రమాలు ప్రజల్లో సంతోషాన్ని తీసుకొచ్చాయి. ప్రభుత్వంపై పాజిటివ్ వాతావరణం తీసుకొచ్చాయి. రేవంతన్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు, మహిళలకు ఫ్రీ బస్ కార్యక్రమాలు సూపర్ సక్సెస్ అయ్యాయి.

02



## కేసీఆర్, హరీష్‌రావుకు హైకోర్టులో బిగ్ షాక్

### కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దుకు నో

**అసెంబ్లీలో చర్చించిన తర్వాతే చర్యలపై నిర్ణయమన్న ప్రభుత్వం**

**హైదరాబాద్, మహా :**

మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు లకు తెలంగాణ హైకోర్టు లో బిగ్ షాక్ తగిలింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్యలకు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది . కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానానికి తెలిపింది.

మిగతా 2లో



03

## సంక్రాంతి కల్లా యాదాద్రి పవర్ ప్లాంట్ రెడీ

### గ్రీన్ పవర్ ఉత్పత్తికి తెలంగాణను కేంద్రంగా చేస్తాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

భూ నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

## కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత

### సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ సేవలు

నల్గొండ నుంచి రెండుసార్లు లోక్‌సభకు ఎన్నిక

**హైదరాబాద్, మహా:**



వామపక్ష దిగ్గజం, సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఆయన మరణంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఓ శకం ముగిసినట్లయింది. సురవరం సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న హైదరాబాద్‌లో జన్మించారు.

మిగతా 3లో

## భారత్, చైనా మధ్య కీలక ముందడుగు

### ఐదేళ్ల తర్వాత మూడు వాణిజ్య మార్గాలు పునఃప్రారంభం

**హిమాచల్, ఉత్తరాఖండ్, సిక్కింలోని మూడు కీలక పాస్‌లు షురూ**

**సరిహద్దుల్లో వాణిజ్యసందడి**



**మహా, స్పెషల్ బ్యూరో:** అమెరికా టారిఫ్ వేటలో పడి.. భారత్ ను ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో భారత్, చైనా మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయి. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత హిమాలయ ప్రాంతంలోని మూడు కీలక వాణిజ్య

మిగతా 3లో



# రేవంత్ ట్రెండ్ సెట్టర్



## ఇరవై మాసాల్లో అరవై పథకాలు

మహిళలకు ఫ్రీ బస్ సక్సెస్..

ఉద్యోగ నియామకాల్లో బెటర్

కులగణనతో సామాజిక న్యాయం

సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళతో కొత్త కాంతులు

రైతు భరోసా.. రుణమాఫీతో ఆసరా

ఇబ్బందులెన్నున్నా.. ముందడుగే

(కంది రామచంద్రారెడ్డి)

మహా : రాజకీయాల్లో ఎవరి పంథా వారిదే. ప్రభుత్వ పాలనలోనూ ఒక్కో నాయకుడిది ఒక్కో శైలి. వైఎస్సార్, చంద్రబాబుది వేర్వేరు శైలులు. కేసీఆర్, జగన్ శైలులూ ఒక్కటి కాదు. ఈ జనరేషన్ సీఎం లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది సెపరేట్ స్టైల్. సింపుల్ గా ప్రజలకు ఏం కావాలో.. తెలుసుకుంటూ ఆడంబరాలకు వెళ్ళకుండా సొంత ఇంటినుండే పాలన అందిస్తున్నారు. ఇరవై మాసాల్లో అరవైకి పైగా కార్యక్రమాలను పట్టాలెక్కించి, సీఎంగా పరిపాలించడం.. రాజ్యాన్ని చక్కదిద్దడం ఇంత సింపులా అనిపిస్తున్నారు. మనలో ఒకడిగా మమేకమవుతా, ప్రతిపక్షంలో ఉన్న ఫైటర్ ను పక్కనబెట్టి పాలకుడిగా, విజనరీగా తనదైన ప్రత్యేక ముద్ర వేస్తున్నారు. అధికారంలోకి రాగానే తనను వేధించిన ప్రత్యర్థుల పనిపడతారని ఆశించిన వారి అంచనాలు పటాపంచలు చేస్తూ.. వ్యూహాత్మకంగా భవిష్యత్తును నిర్మిస్తున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన, గాంధీ సరోవర్ లాంటి భారీ ప్రాజెక్టులకు ప్రణాళికలు రూపొందిస్తూనే, సంక్షేమాన్ని ప్రతీ గడపకు చేర్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. మొదట్లో దూకుడుకు కేరాఫ్ గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇపుడు సింపుల్ గా సైలెంట్ గా అన్నీ చక్కబెడుతున్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సన్నబియ్యం కార్యక్రమాలు ప్రజల్లో సంతోషాన్ని తీసుకొచ్చాయి. ప్రభుత్వంపై పాజిటివ్ వాతావరణం తీసుకొచ్చాయి. రేవంతన్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు, మహిళలకు ఫ్రీ బస్ కార్యక్రమాలు సూపర్ సక్సెస్ అయ్యాయి.

### ప్రజల ముఖ్యమంత్రి

గత పదేళ్లలో హైదరాబాద్ లో ఎన్నోసార్లు భారీ వర్షం పడింది. వరద ముంచెత్తింది. ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కానీ ఏనాడూ గత ముఖ్యమంత్రి ప్రజలను పరామర్శించలేదు. నేనున్నానంటూ భరోసా ఇవ్వలేదు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం అలా కాదు. హైదరాబాద్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు నేనున్నానంటూ భరోసానిచ్చారు. అదే సీఎం రేవంత్ రెడ్డి, ఇతర నాయకులకు ఉన్న తేడా. అందుకే సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. నిజమైన ప్రజల ముఖ్యమంత్రి అంటూ జనం ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

### ఎన్నో సంచలన నిర్ణయాలు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే ప్రజల సంక్షేమం కోసం పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రెండ్ సెట్టర్ సీఎంగా, డేరింగ్ పాలనతో రాష్ట్ర ప్రజలలో కొత్త ఆశలు నింపుతున్నారు. హైడ్రా హైదరాబాద్ లో నాలాలు, చెరువుల ఆక్రమణ దారుల్లో భయాన్ని కలిగించగా, డ్రగ్స్ నిర్మూలనపై ఉక్కుపాదం మోపారు.

### ప్రధాన విజయాలు

- **సన్నబియ్యం పంపిణీ** – రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యం అందజేత
- **ఇందిరమ్మ ఇళ్ళు** – గృహ నిర్మాణ పథకం పునరుద్ధరణ, లక్షల ఇళ్ల నిర్మాణానికి చర్యలు
- **కొత్త రేషన్ కార్డులు** – అర్హులైన కొత్త కుటుంబాలకు జారీ
- **గృహజ్యోతి** – గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- **మహాలక్ష్మి పథకం** – రాష్ట్ర మహిళలకు ఉచిత బస్ ప్రయాణం

### రైతు సంక్షేమం

- **రైతు భరోసా** – రైతులకు నేరుగా ఎకరాకు రూ.6వేల చొప్పున ఆర్థిక సహాయం
- **రుణ మాఫీ** – రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు
- సాగునీటి సదుపాయాల విస్తరణ

### సామాజిక న్యాయం

- **కులగణన ప్రారంభం** – సామాజిక సమానత్వానికి చారిత్రాత్మక అడుగు
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రత్యేక నిధుల కేటాయింపు

### ఆరోగ్యం, విద్య

- ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధి
- గురుకులాలు, మోడల్ స్కూల్స్, డిగ్రీ కాలేజీల బలోపేతం
- టీచర్లకు వసతులు, పదోన్నతులు

### ఉపాధి -అభివృద్ధి

- కొత్త ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు 50వేలకు పైగా ఉద్యోగాల భర్తీ
- ఐటీ, పరిశ్రమల్లో పెట్టుబడుల రాక.. 1.70లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు
- పట్టణాభివృద్ధి, ఫ్లైఓవర్లు, మౌలిక వసతుల పనులు వేగవంతం

## విమానాశ్రయాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల పనులు చకచకా ముందుకు కదిలాయి. హైదరాబాద్ తర్వాత రెండో విమానాశ్రయంగా వరంగల్ కు అన్నీ క్లియర్ కాగా, ఈ ఏడాదే పనులు ప్రారంభం కానున్నాయి. రెండేళ్ళలో విమానాలు కూడా తిరగనున్నాయి. మూడో విమానాశ్రయంగా ఆదిలాబాద్ కు కూడా గ్రీన్ సిగ్నల్ లభించింది. దీనికి సంబంధించి భూసేకరణ జరగాల్సి ఉంది. రామగుండం, నిజామాబాద్ , కొత్తగూడెం ఎయిర్ పోర్టులు కూడా ప్రతిపాదనల్లో ఉన్నాయి.

## హైదరాబాద్ అభివృద్ధి ప్రణాళికలు

- **మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి:** మూసీ నదిని పునరుజ్జీవనం చేసి, హైదరాబాద్‌ను పర్యాటక ఆకర్షణగా మార్చే ప్రణాళిక. ఈ ఏడాదే తొలిదశ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.
- **భారత్ ఫ్యూచర్ సిటీ:** తుక్కుగూడ, శంషాబాద్ ప్రాంతంలో 40-50 వేల ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నగర నిర్మాణం. ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్‌ను న్యూయార్క్, టోక్యోలతో పోటీపడేలా చేయాలని సీఎం సంకల్పం. ఇప్పటికే రోడ్ల నిర్మాణాలు ప్రారంభం కాగా, దీనికోసం ప్రత్యేక అథారిటీ కూడా ఏర్పాటుచేశారు.
- **మెట్రో విస్తరణ:** షామీర్‌పేట్, మేడ్చల్ వరకు మెట్రో రైలు విస్తరణకు కృషి చేస్తున్నారు. మెట్రో రెండోదశ పాత నగరం మీదుగానే ప్రారంభించేలా అలైన్ మెంట్ ఖరారుచేశారు.
- **రీజినల్ రింగ్ రోడ్ :** 360 కి.మీ. పొడవైన ఈ రోడ్డు తెలంగాణకు "మణిహారం"కానుంది. దీనికి అనుబంధంగా 11 కొత్త రేడియల్ రోడ్లు, రింగ్ రైల్వే లైన్ నిర్మాణం కూడా ప్రణాళికలో ఉన్నాయి. ఉత్తర, దక్షిణ భాగాలుగా దీనిని విభజించగా, టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది.

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని

### రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక



**హైదరాబాద్, మహా:** మేడ్చల్ జిల్లా గాజుల రామవరంలో జరిగిన సీపీఐ రాష్ట్ర నాలుగోవ మహాసభల ముగింపు రోజు రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెండోసారి సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. రెండుసార్లు కొత్తగూడెం ఎమ్మెల్యేగా, రెండోసారి సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడంతో నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సాంబశివరావు తొలుత పాత్రికేయునిగా కొత్తగూడెంలో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అంచెలంచెలుగా ఐదు దశాబ్దాల పాటు పార్టీలో వివిధ హోదాల్లో పని చేస్తూ క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. తన రాజకీయ జీవితాన్ని కొత్తగూడెంలో ప్రారంభించి సీపీఐ పార్టీ ఉద్యమంలో కీలక నేతగా ఎదిగారు. పోలీస్ లాఠీ దెబ్బలు, అరెస్టులు, పేద ప్రజల పక్షాన ఉద్యమాల చేశారు. సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కుల కోసం నిరంతరం పోరుబాట సాగించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై శాసనసభలో గొంతును అణగారిన ప్రజల కోసం వినిపిస్తున్నారు. అలాగే సింగరేణి ఏఐటీయూసీ విభాగానికి సైతం గౌరవ అధ్యక్షులుగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.

## కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

### మంత్రిగా చేసినా కేటీఆర్‌కు పొలిటికల్ మెచ్యూరిటీ రాలే

మీరంతా సోనియా ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా?

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫైర్



**హైదరాబాద్, మహా:** పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సెటైర్లు వేశారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోపాటు ఆ పార్టీ నేత కేటీఆర్‌పై ఫైర్ అయ్యారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు.

**కేసీఆర్‌ను అడిగి తెలుసుకో..**

కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటుంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలంటించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు.



## క్యూ లైన్లు ఉండొద్దు

### చెప్పులు పెట్టించి ప్రభుత్వాన్ని బద్నాం చేయిస్తున్నారు

- డిమాండ్ ఎక్కువ ఉన్న జిల్లాలకు యూరియా
- అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు
- యూరియా కొరతపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి తుమ్మల ఫోన్

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొనుగోలు కేంద్రాల వద్ద క్యూ లైన్ లు లేకుండా చూడాలని, టోకెన్ పద్ధతిలో స్టాక్ ను బట్టి రైతులకు యూరియా బస్తాలు అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచనలు చేశారు. రైతాంగం ప్రయోజనాల కంటే రాజకీయ స్వార్థంతో విమర్శలు చేయడం, క్యూ లైన్ లో చెప్పులు పెట్టించి సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని బద్నాం చేస్తుండటంపై మండిపడ్డారు. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు,పూర్తిగా కేంద్ర ఎరువులు రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయని, కానీ ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు, సరఫరాలపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. డిమాండ్ తక్కువగా ఉన్న జిల్లాల నుండి డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాలకు యూరియాను తరలించి, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

### కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి తుమ్మల ఫోన్..

రామగుండం ఎరువుల కర్మాగారం నుంచి 63 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసే విషయంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని ఫోన్ లో మంత్రి తుమ్మల కోరారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కూడా ఫోన్ లో మాట్లాడారు. కేంద్రం నుంచి రావాల్సిన యూరియాపై కేంద్రంతో మాట్లాడాలని కిషన్ రెడ్డిని కోరారు. యూరియా విషయంలో కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ, రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. పాసుబుక్‌లను అనుసంధానం చేసి యూరియాను పంపిణీ చేసే అవకాశాలను పరిశీలించాలన్నారు. రాష్ట్ర అవసరాల దృష్ట్యా కేంద్రం 50 వేల మెట్రిక్ టన్నులు ఈ నెలలో సరఫరా చేస్తామన్నారని, కానీ 28,600 మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించారని తెలిపారు. అందులో 13 వేల మెట్రిక్ టన్నులు గురువారం వరకు రాష్ట్రానికి సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ యూరియాను కూడా డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాలకు తరలించి, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## ఆపరేషన్ సిందూర్ వల్ల
# యూరియా కొరత

**రైతులకు సరిపడే యూరియా వారం రోజుల్లో అందిస్తాం**

**కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను వాళ్లు ఎలా ఖర్చు చేస్తారు?**

**చెప్పులను లైన్‌లో పెట్టి తక్కువ స్థాయి రాజకీయాలు చేస్తున్నారు**

**బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు**

**సిద్దిపేట, మహా:** మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని అన్నారు. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేటలోని విఏఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని.. కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని గుర్తు చేశారు. రైతులందరికీ సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు.

**కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారు?**

రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని, అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు ఎంపీ రఘునందన్ రావు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు.

# సంక్రాంతి కల్లా యాదాద్రి పవర్ ప్లాంట్ రెడీ

- **గ్రీన్ పవర్ ఉత్పత్తికి తెలంగాణను కేంద్రంగా చేస్తాం**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు**
- **భూ నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత**



**హైదరాబాద్, మహా:** రానున్న జనవరి 15 నాటికి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్ ను జాతికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కోసం భూములు ఇచ్చిన భూ నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. మొత్తం 320 మందికి నియామక పత్రాలు అందజేయగా, భవిష్యత్లో మొత్తం 500 మందికి పైగా ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు.ఉద్యోగాల కోసం దీర్ఘకాలంగా ఎదురు చూసిన నిర్వాసిత కుటుంబాలకు ఆశ్రయం లభించేలా ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అందరి ఆశీస్సులతో 2023 డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగా, వెనువెంటనే 2024 ఫిబ్రవరిలో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి, పర్యావరణ అనుమతులను వెంటనే తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం వివరించారు. ఆనాటి నుంచి రోజువారీగా యాదాద్రి పవర్ ప్రాజెక్టు పనులను పర్యవేక్షణ చేస్తూ, ప్రతి వారం ప్రాజెక్టులో పూర్తి చేయాల్సిన పనులకు క్యాలెండర్ నిర్దేశించి ఆ మేరకు పని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఆ క్రమంలోనే ఇప్పటికే రెండు యూనిట్లను జాతికి అంకితం చేశామని తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లోని గ్రామాల్లో ప్రపంచ స్థాయి విద్యను, కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా సీఎస్ఆర్ నిధుల నుంచి అందజేస్తామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.

**విద్యుత్ సంస్థలకు వేల కోట్లు చెల్లిస్తున్నాం..**

పవర్ ప్లాంట్ పరిసరాలలోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేస్తామని, స్థానిక ప్రజలు ఇబ్బంది పడకుండా , రహదారులు దెబ్బ తినకుండా ప్రత్యేకంగా సిసి రోడ్లు, ఫ్లై ఓవర్లు నిర్మిస్తామని తెలిపారు. రహదారుల నిర్మాణ క్రమంలో భూసేకరణకు అవసరమైన నిధులను మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. దేశంలోనే అత్యున్నత, అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తికి తెలంగాణను కేంద్రంగా చేస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు, 51 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును, 17 వేల కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా అర్హులకు అందిస్తుంది అన్నారు. పేదల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు వేల కోట్లు చెల్లిస్తుందని వివరించారు. ఓవైపు ఉచిత విద్యుత్ పథకాలు, మరోవైపు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ఎన్ని సవాళ్లు ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. భూములు కోల్పోయి ఉద్యోగాలు రాక సుదీర్ఘకాలంగా దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్వాసితులు అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని గొప్ప సంకల్పంతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా 500 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు ఇవ్వగలిగామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ ఉద్యోగాల నియామకం మూలంగా 500 కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది, రాష్ట్ర అభివృద్ధికి ఇతోధికంగా సేవలు అందించాలని అన్నారు.

## కేసీఆర్, హరీష్‌రావుకు
# హైకోర్టులో బిగ్ షాక్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వంపైన కూడా హైకోర్టు ఫైర్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి, ఆ తరువాత 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుండి వెంటనే 60 పేజీల రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8బి, 8సి నోటీసులు ఇవ్వకుండా పిటీషనర్లపై ఆరోపణలు చేయడాన్ని చట్ట విరుద్ధమని హైకోర్టు అభిప్రాయపడింది. దీనిపై మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది . రానున్న రోజుల్లో ఈ నివేదికలోని అంశాలు రాజకీయంగా సంచలనంగా మారే అవకాశం ఉంది.

**రిపోర్టులో ఏముంది?**

కాళేశ్వరం కమిషన్ నివేదిక విషయంలో కేసీఆర్, హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాశం అవుతున్నాయి. ఈ రిపోర్టును కేసీఆర్ ఎందుకు రద్దుచేయాలని కోరుతున్నారనే అంశం ఆసక్తి రేపుతోంది. జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదిక బయటకు వస్తే నిజంగానే కేసీఆర్ కు నష్టం జరుగుతుందా అనేదానిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ రిపోర్టును అడ్డు పెట్టుకుని తమ ఇమేజ్ ను డ్యామేజ్ చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అయితే నివేదికను రద్దు చేయాలని కేసీఆర్ చేస్తున్న వాదన సరికాదని నిపుణులు అంటున్నారు.

# భారత్, చైనా మధ్య కీలక ముందడుగు

**ఐదేళ్ల తర్వాత మూడు వాణిజ్య మార్గాలు పునఃప్రారంభం**

**హిమాచల్, ఉత్తరాఖండ్, సిక్కింలోని మూడు కీలక పాస్‌లు షురూ**

**సరిహద్దుల్లో వాణిజ్యసందడి**

(మొదటిపేజీ తరువాయి)

మార్గాలను తిరిగి ప్రారంభించాలని భారత్, చైనా నిర్ణయించాయి. ఈ మేరకు వాణిజ్య కేంద్రాలు తెరుచుకున్నాయి. ఈ నిర్ణయం సరిహద్దు ప్రాంతాల ప్రజలకు, టిబెట్ ఆర్థిక వ్యవస్థకు, ఇరు దేశాల సంబంధాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల ఢిల్లీలో పర్యటించిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో జరిగిన చర్చల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, హిమాచల్ ప్రదేశ్‌లోని షిప్కిలా పాస్, ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్, సిక్కింలోని నాథూ లా పాస్‌ల ద్వారా వాణిజ్యం పునఃప్రారంభం కానుంది. ఈ మార్గాలు టిబెట్‌లోని షిగాట్సే, లాసా, నియింగ్చి వంటి ప్రాంతాలను భారత సరిహద్దు ప్రాంతాలతో కలుపుతాయి. 2020లో కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ఈ మూడు మార్గాలను మూసివేశారు. ఆ తర్వాత ఇరు దేశాల సైనికుల మధ్య సరిహద్దుల్లో ఘర్షణలు, సైనిక ప్రతిష్టంభన నెలకొనడంతో వీటిని తిరిగి తెరవడంలో ఆలస్యం జరిగింది. వ్యాపారులు ఎప్పటినుంచో కోరుతున్నప్పటికీ, పరిస్థితుల కారణంగా ఇన్నాళ్లూ మూసే ఉంచారు.

**భారత్ దే ఆధిపత్యం**

మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యంలో చైనా ఆధిపత్యం ఉన్నప్పటికీ, ఈ మూడు సరిహద్దు మార్గాల ద్వారా జరిగే వాణిజ్యంలో మాత్రం భారత్‌దే పైచేయిగా ఉంది. ఇక్కడి నుంచి టిబెట్‌కు జరిగే ఎగుమతులు, అక్కడి నుంచి జరిగే దిగుమతుల కంటే ఎక్కువగా ఉండటం విశేషం. సాధారణంగా మే నుంచి నవంబర్ మధ్య ఈ మార్గాల్లో వాణిజ్య కార్యకలాపాలు జరుగుతాయి. తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో సరిహద్దు ప్రాంతాల్లో మళ్లీ వాణిజ్య సందడి మొదలుకానుంది. ఈ ట్రేడ్ పోస్టులను ఇరువైపులా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు వాడుకునేవారు. ఈ మార్గాలు చైనా వైపు షిగాట్సె, లాసా, న్యింగ్చిలను చేరుతాయి. పై మూడింట నాథులా పాస్ అత్యంత రద్దీగా ఉండే మార్గం. వాణిజ్యం, రాకపోకలు అత్యధికంగా ఇక్కడి నుంచే జరుగుతాయి. షిప్కిలా పాస్ ద్వారా వాణిజ్యం పరిమితంగానే ఉంటోంది. లిపులేఖ్ పాస్ ఉత్తరాఖండ్‌లోని పిథోర్‌ఘడ్‌కు అనుసంధానమై ఉంటుంది. ఈ మార్గంలో రహదారి సౌకర్యం అంత అనువుగా ఉండదు.

# అక్రమంగా యూరియా అమ్మకాలు

**దీనివల్ల కొరత ఏర్పడి రైతులకు ఇబ్బందులు**

అక్రమంగా బ్లాక్ మార్కెట్‌లో రూ. 400కు అమ్ముతున్నారు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

చిమ్మ చీకట్లు అలుముకోవడం మహానగరమా? అంటూ ప్రశ్న

హౌస్ అరెస్టులు చేసేంత భయం ప్రభుత్వానికి ఎందుకని మండిపాటు



**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో అక్రమంగా యూరియా అమ్మకాలు జరుగుతున్నాయని, దీనివల్ల యూరియా కొరత ఏర్పడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. తక్షణమే ఈ అక్రమ అమ్మకాలను అరికట్టాలని ఆయన తెలంగాణ ప్రభుత్వానికి సూచించారు. సబ్సిడీపై రూ. 265కే యూరియా సంచీని రైతులకు రూ. 265కే అందిస్తున్నామని, ఒక సంచీపై కేంద్రం రూ. 2,200 నుంచి రూ. 2,400 సబ్సిడీ ఇస్తోందని కిషన్ రెడ్డి వివరించారు. ఒక సంచీ అసలు ధర రూ. 2,650 వరకు ఉంటుందని తెలిపారు. కానీ ఈ యూరియా అక్రమంగా బ్లాక్ మార్కెట్‌లో రూ. 400కు అమ్ముతున్నారని ఆరోపించారు. "రైతులు అవసరానికి మించి యూరియాను నిల్వ చేసుకోకూడదు. అవసరమైనంత వరకే ఉపయోగించాలి" అని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తిని పెంచామని, స్థానిక అవసరాలను తీర్చడానికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా అదనపు సరఫరాలను తెప్పిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.

**దేశంలో ఏదైనా ఉందంటే అది హైదరాబాదే..**

వీధి లైట్లు వెలగని నగరం దేశంలో ఏదైనా ఉందంటే అది హైదరాబాదేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చీకటి పడితే వీధిలైట్లు వెలగక దయనీయమైన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కడ ఉందో అక్కడే వెలుగులా అని విమర్శించారు. ప్రభుత్వం రియల్ హైదరాబాద్ వదిలేసి.. రియల్ ఎస్టేట్ హైదరాబాద్ చుట్టూ తిరుగుతోందని ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ విశ్వనగరం అన్నారు.. రేవంత్‌రెడ్డి అంతకన్నా మహా విశ్వనగరం అంటున్నారని ఎద్దేవా చేశారు. చిమ్మ చీకట్లు అలుముకోవడం మహానగరమా? అని ప్రశ్నించారు. మౌలిక వసతుల్లేక నగర ప్రజలు అల్లాడుతున్నారని, ఎక్కడ చూసినా డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతోందన్నారు. హౌస్ అరెస్టులు చేసేంత భయం ప్రభుత్వానికి ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని, పార్టీ నేతలను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. అరెస్టులకు భయపడేది లేదని, అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

## కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

కర్నూల్‌లోని మున్సిపల్ హైస్కూల్, కోల్స్ మెమోరియల్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, 1964లో కర్నూల్‌లో బీఏ (హిస్టరీ) చదివి, 1967లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 15 ఏళ్ల వయసులోనే కర్నూల్‌లోని తన స్కూల్‌లో బ్లాక్‌బోర్డులు, చాక్‌పీసులు, పుస్తకాల కోసం ఆందోళనలో కీలక పాత్ర పోషించారు. సుధాకర్ రెడ్డి 1971లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌లో చేరారు. 1998లో నల్గొండ నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై, 2004లో రెండోసారి గెలుపొందారు. 2004లో ఆయన లేబర్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. రైతుల సమస్యలు, కార్మికుల హక్కులు, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. 2000లో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనల్లో కీలకంగా వ్యవహరించారు.ఆయన మరణంపై సీపీఐ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి మరణంతో కమ్యూనిస్ట్ ఉద్యమం ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు పలువురు నాయకులు సానుభూతి తెలిపారు.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతుగా తీర్పులిచ్చారు

**ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై అమిత్ షా ఆరోపణలు**



**మహా:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన నక్సలిజానికి 'మద్దతు' ఇస్తున్నారని ఆరోపించారు. కేరళలోని ఓ న్యూస్ కన్‌క్లేవ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సందర్భంగా అమిత్‌షా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతుగా తీర్పులిచ్చారని విమర్శించారు. భారత ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ ఎంపిక చేయడంతో, కేరళలో ఆ పార్టీ గెలిచే అవకాశాలు బాగా తగ్గిపోయాయని అమిత్‌షా జోస్యం చెప్పారు. 'కేరళ కూడా నక్సల్ బాధిత రాష్ట్రం. కానీ వామపక్ష పార్టీల ఒత్తిడితో కాంగ్రెస్ పార్టీ నక్సలిజానికి మద్దతు ఇచ్చిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడుతోంది. దీన్ని కేరళ ప్రజలు కచ్చితంగా వ్యతిరేకిస్తారు' అని అమిత్‌షా అన్నారు.







# ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్

## రిజిస్ట్రేషన్‌కు రూ.70 వేలు డిమాండ్

### పట్టపడిన వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ రాజేశ్



**ఎల్బీనగర్,మహా:** వనస్థలిపురంలోని సబ్ రిజిస్టర్ ఆఫీసులో అవినీతిపై ఏసీబీ అధికారులకు పలు ఫిర్యాదులు రావడంతో శుక్రవారం దాడులు నిర్వహించారు. స్థల రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రార్ డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో వనస్థలిపురం సబ్ రిజిస్టర్ ఆఫీసు లో సోదాలు నిర్వహించారు. వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ రాజేశ్ ను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. తుర్కయంజాల్ లోని ఒక 200గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ రాజేశ్ రూ, లక్ష డిమాండ్ చేశారు. బాధితుడు అంత ఇవ్వలేనని రూ, 70 వేలు ఇస్తానని ఒప్పుకుని, ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడి రూ, 70 వేలు లంచం తీసుకుంటుండగా దాడి చేసి పట్టుకున్నారు. రాజేశ్ తోపాటు టైపిస్ట్ గా పని చేస్తున్న రమేశ్ ను సైతం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# బీజేపీ రాష్ట్ర పార్టీ ప్రజా సమస్యలపై పిలిపిస్తే అరెస్టులు

## బీజేపీ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్



**రంగారెడ్డి జిల్లా మహా:** డ్రైనేజ్, నాలా వ్యవస్థ, రోడ్లన్నీ గుంతల మయంగా మారిన దుస్థితి గురించి ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా అంటూ అమ్రాబాద్ బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, పోలీసులను ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులను, శుక్రవారం తెల్లవారుజాము సమయంలో అమ్రాబాద్ పోలీసులు ఇల్లలకు చొరబడి అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఈ అరెస్టులను నిరసిస్తూ, మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... సేవ్ తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హైదరాబాదుకు వెళుతున్నారని తెలుసుకొని అరెస్టు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఈ వర్షాకాలంలో చిన్న గ్రామాల నుండి పెద్ద పట్టణాల వరకు డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు లాగా నీరు నిండి రోడ్డుపై పొంగి పొర్లుతున్నాయని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రోడ్లన్నీ గుంతల మయంగా మారి వాహనదారులకు, పాదాచారులకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. కానీ ఇక్కడ ఉన్నటువంటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వము, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజా హక్కులను దుర్వినియోగం చేయడం ప్రజల అవసరాల అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన లేకపోవడం, సరైన ప్రణాళిక లేకపోవడం నిధులను విడుదల చేయకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి పాతబడిన డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించకపోవడం వల్ల మురుగునీరు రోడ్ల పైన ఇళ్ల దగ్గర నిలిచిపోయి ప్రజలు అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది కావున ఇప్పుడైనా ప్రభుత్వము అధికారులు కలిసి డ్రైనేజీ వ్యవస్థను నాలా వ్యవస్థను గుంతల మయం అయినటువంటి రోడ్లను వెంటనే పూర్తి చేసి ప్రజల బాగోగులను తెలుసుకొని సమస్యను పరిష్కరించాలి కానీ పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిజెపి నాయకులను అరెస్టులు చేసినంతమాత్రాన ప్రజలు చూస్తూ ఊరుకోరని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగిశెట్టి నాగరాజు, నోముల చంద్రయ్య గౌడ్, జబ్బు కృష్ణ యాదవ్, నోముల రాజు గౌడ్, భోగరాజు శంకర్, ఉప్పల పరమేష్, నోముల శంకర్ గౌడ్, కంచర్ల అజయ్, టేకులపల్లి మల్లేష్ యాదవ్, తదితరులను అరెస్టు చేయడం జరిగింది.

# వంద రోజుల్లో రెట్టింపు ఇస్తాం

## ఇన్వెస్ట్మెంట్ పేరుతో మోసం.. ఇద్దరిని అరెస్ట్ చేసిన నాగోల్ పోలీసులు




**ఎల్బీనగర్,మహా:** పెట్టుబడుల పేరుతో ప్రజలను నమ్మబలికి డబ్బులు కాజేసిన ఇద్దరిని శుక్రవారం నాగోల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బుల్ జానీ తెలిపిన వివరాలు ... ఏపీ లోని చిత్తూరు జిల్లా వెంకటగిరి కోటకు చెందిన ఖాన్ రియాజ్ (33) ఉపాధి కోసం హైదరాబాద్ లోని మణికకొండలో టీవీ టెక్నీషియన్ గా పని చేస్తున్నాడు. హైదరాబాద్ లోని చిక్కడపల్లికి చెందిన సురేశ్ (50) ఇద్దరు కలిసి 2024లో నాగోల్ చౌరస్తా వద్ద "మామ మెటల్స్" పేరుతో కంపెనీని స్థాపించారు. "లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే రోజుకు రూ.2,000 లాభం ఇస్తామని, 100 రోజుల్లో డబ్బు రెట్టింపు అవుతుందని, దుబాయ్ నుంచి బంగారం తెప్పించి తక్కువ ధరలో ఇస్తాం" అంటూ ఆకర్షణీయమైన వాగ్దానాలతో అనేక మందిని నమ్మబలికారు. వీరి మాటలు నమ్మి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారు. లాభాలు ఇవ్వకపోవడంతో పాటు నిందితులు కనిపించకపోవడంతో మోసపోయిన గుర్తించిన బాధితులు నాగోల్ పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదుల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ప్రజల నుంచి దాదాపు కోటి రూపాయలు పెట్టుబడిగా వసూలు చేసినట్లు దర్యాప్తులో బయటపడింది. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయమూర్తి వారిని రిమాండ్‌కు తరలించారని సీఐ మహమ్మద్ మక్బుల్ జానీ తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనము సమావేశ మందిరంలో గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్ల పై డిసిపిలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 27న వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయన్నునందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు 44 చెరువులను గుర్తించినట్లు తెలిపారు. గణేష్ శోభాయాత్ర నిర్వహించే దారిలో గుంతలు పడిన రహదారులు, ప్యాచ్ వర్క్ రిపేర్ పనులు, గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రెన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని, అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలని, సమస్యలు ఎక్కువగా ఉన్నచోట భారీ బందోబస్తూ కల్పించాలని, సిసి కెమెరాలు ఏర్పాట్లు చేయాలని, భారీ కేడింగ్, బందోబస్త్, మెడికల్, సానిటేషన్, కంట్రోలింగ్ రూం తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నంబరింగ్ ఇచ్చిన మండపాల దగ్గర పరిశుభ్రత పాటించాలని, మండపాల దగ్గర ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఫాగింగ్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యుత్ కు సంబంధించి ఫోల్స్ అవసరమున్నచోట ఏర్పాటు చేయాలని, లోహ్యాంగింగ్ వైర్స్ ని సరి చేయాలని అన్నారు. విగ్రహాలు ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జనం సమయంలో వేలాడే తీగలు, వంగి ఉన్న చెట్లు, తదితర వాటిని తొలిగించాలని తెలిపారు. చెరువుల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలి సూచించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసేలా, నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండ విద్యుత్ సరఫరా చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాట్లు చేపట్టేలా అధికారులకు సూచనలు చేయాలని కలెక్టర్ గారిని కోరడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, శంషాబాద్ అడిషనల్ డిసిపి కె. రామ్ కుమార్, మాదాపూర్ అడిషనల్ డిసిపి సాయిరామ్, ఆర్డీఓలు అనంత రెడ్డి, చంద్రకళ, సరిత, జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కడ్తాల్ మండల కేంద్రంలో గో బ్యాక్ మార్వాడీ బంద్

**ఆమనగల్లు, మహా:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్వాడీలకు వ్యతిరేకంగా ఓయూ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు కడ్తాల్ వర్తక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వర్తక వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందు చేపట్టారు..కడ్తాల్ వర్తక సంఘం ఆధ్వర్యంలో గో బ్యాక్ మార్వాడీ,మార్వాడీ వద్దు లోకల్ ముద్దు,మన ప్రాంతంమన వ్యాపారం అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు మండల కేంద్రంలోని డా.బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి,వినతి వినతిపత్రం సమర్పించి నిరసన చేపట్టారు..అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షుడు ఆసిఫ్ అలీ, గౌరవ అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్ లు మాట్లాడుతూ గత కొంతకాలంగా మార్వాడీ దుకాణాల వల్ల స్థానిక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని,స్థానికులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయిందని,మార్వాడీలతో కడ్తాల్ పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో స్థానిక వ్యాపారస్తులకు అన్యాయం జరుగుతుందన్నారు.స్థానికులు జీవన ఉపాధి కోల్పోతున్నారని,మా ప్రాంతంలో మేమే వ్యాపారం కొనసాగిస్తామనితెలిపారు.భవిష త్తులో ఇలాంటి సంఘటనలకు కడ్తాల్ వర్తక సంఘం తప్పకుండా మద్దతు ఇస్తామన్నారు. బందు చేపడుతున్న వర్తక సంఘం నాయకులను కడ్తాల్ పోలీసులు స్టేషన్ కు తరలించారు..ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు ఊరే వెంకటేష్,రాజేందర్ యాదవ్,గౌస్,చంద్రశేఖర్,శ్రీనాథ్,శ్రీకాంత్ రెడ్డి,కిరణ్,శ్రీనివాస్,భూపాల్,రాఘవేందర్,రవి,శ్రీశైలం,పాండు,నాగేష్,యూసుఫ్,శివ,లక్ష్మీనారాయణ, వీరేంద్ర,రాజు,యాదయ్య,చంద్రప్రకాష్,సైదులు,రమేష్,పిట్టు,మల్లేష్,శ్రీకాంత్ మరియు పెద్ద సంఖ్యలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు బంద్




**ఆమనగల్లు, మహా:** మార్వాడీ వ్యాపారాలకు వ్యతిరేకంగా ఆమనగల్లు బంద్కు వ్యాపారస్తులు పిలుపునిచ్చారు. నార్త్ ఇండియా నుంచి వచ్చి తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని, వ్యాపారులు ఆవేదన చెందుతున్నారు. మార్వాడీలు అన్ని వ్యాపారాలకు విస్తారిస్తున్నారని, వాళ్ల మనుషులకే ఉద్యోగాలు ఇస్తున్నారని, ప్రజలకు నాసిరకం వస్తువులు అమ్ముతున్నారని ఓయూ జేఏసీ ఇచ్చిన పిలుపుకు మద్దతుగా ఆమనగల్లు కిరాణా, వస్త్ర, వర్తక, స్వర్ణకార, విశ్వబ్రాహ్మణ మరియు ఇతర వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

## గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**ఆమనగల్లు, మహా:** ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవడంతో ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంతత పొందుతారని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు.శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో గ్రామదేవత పోచమ్మ దేవాలయంలో,బోనాల ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. బోనాల ఉత్సవాలలో భాగంగా పోచమ్మ దేవాలయం ఉత్సవ కమిటీ సభ్యులకు 51,116/రూపాయల విరాళాన్ని అందజేశారు. రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు దేవాలయాల అభివృద్ధి మరియు మౌలిక వసతుల ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో నాలుగు రోజులపాటు జరిగిన బోనాల ఉత్సవ కార్యక్రమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన అధికారులకు, అనధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యం యాదవ్ కమిటీ సభ్యులు చేగూరి రాములు,కందికంటి యాదయ్య గౌడ్ ,వాంకుడావత్ రాంచందర్ నాయక్, మూడ అశోక్ ,జల్కం నాగార్జున, బోసు రవి,భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహమంటే ఇదేరా...

### బాధలో ఉన్న స్నేహితురాలికి ఓదార్పు

**రంగారెడ్డి జిల్లా మహా:** స్నేహితురాలి భర్త అకాల మరణంతో, ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచిన నాటి స్నేహితులు. స్నేహితురాలు భర్త ఆకాల మరణం చెందడంతో ఆర్థిక సహాయం అందజేసిన 20062007 బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులు.. వివరాలలోకి వెళ్తే... రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన స్వప్నతో, మంచాల మండల కేంద్రానికి చెందిన వెంకటేష్‌కు గత 10 సంవత్సరాల క్రితం వివాహం జరగగా, గత కొన్ని రోజుల క్రితం ఆమె భర్త కానిస్టేబుల్ వెంకటేష్ హార్ట్ ఎటాక్ తో అకాల మరణం చెందాడు. దింతో శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి, ఆమెకు నాటి స్నేహితులు 63వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి బాసటగా నిలిచారు.

# ఐసీఎన్ అతిపెద్ద సహజ శరీర దృఢత్వ పోటీలు

## డెక్కన్ అప్‌రైజింగ్ 2025కు హైదరాబాద్ ఆతిథ్యం




**రాజేంద్రనగర్ మహా ;** అతిపెద్ద సహజ శరీర దృఢత్వ పోటీలు ఈనెల 23, 24వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షులు, డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే, ఆచార్య తెలిపారు. శంషాబాద్‌లోని ప్రవేట్ కన్వెన్షన్ సెంటర్‌లో మీడియా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఈవెంట్ ఎస్సార్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో నాలుగు వందల మందికి పైగా అథ్లెట్లు దేశ, విదేశాల నుంచి హాజరు కానున్నారు. ఈ రెండు రోజుల యాక్షన్ ప్యాక్ ఈవెంట్‌కు వెల్‌వర్స్డ్ ప్రెజెంటింగ్ పార్ట్నర్‌గా వ్యవహరిస్తోందన్నారు. ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నేచరల్ ఫిట్‌నెస్‌కు మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్య అతిథిగా శనివారం హాజరు కానున్నారన్నారు. వివిధ కేటగిరీలలో. బాడీబిల్డింగ్, ఫిట్ ఫ్యాషన్, ఫిట్‌నెస్ మోడలింగ్, ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్‌లలో పాల్గొననున్నారు. భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచురల్ ఫిట్‌నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్ పోటీలను తీసుకువస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ.. కొత్త తరానికి స్వాగతం పలుకుతున్నామన్నారు. విభిన్న కేటగిరీ పోటీలలో మెన్ ఫిజిక్, క్లాసిక్ ఫిజిక్, బాడీబిల్డింగ్, మహిళల కోసం బికినీ, ఫిగర్, ఫిట్‌నెస్ మోడల్, స్పోర్ట్స్ మోడల్ వంటి విభాగాలు ఉన్నాయి. ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్, ఫిట్ ఫ్యాషన్ వంటి ప్రజాదరణ పొందిన విభాగాల్లోనూ ఫిట్‌నెస్, గ్లామర్ కలయికతో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈవెంట్లో 400 మందికి పైగా అథ్లెట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అథ్లెట్లు ఐసీఎన్ యాంటీడోపింగ్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ వేదికపై ఐసీఎన్ ప్రోస్, అంతర్జాతీయ ఛాంపియన్లు, ఫిట్‌నెస్ ఐకాన్లు, లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లూయెన్సర్లు, స్టార్ అథ్లెట్లతో పాటు అభ్యాసక అథ్లెట్లు కూడా గ్లోబల్ స్థాయిలో తమ ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఐసీఎన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేచరల్ ఫిట్‌నెస్ ఫెడరేషన్‌లలో ఒకటి. ఇది ప్రస్తుతం బెంగళూరు, గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, సూరత్ తదితర పట్టణాలనుంచి అథ్లెట్లు పాల్గొంటున్నారు.



# ఆర్గానిక్ హెల్త్ కిట్ల పంపిణీ

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపు వ జయవంతంగా ముగిసింది. ప్రజల ఆరోగ్యం, మారుతున్న జీవన విధానాలను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్లను గ్రామస్థులకు ఫౌండేషన్ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: క్యామ రాజేష్



**ఆమనగల్లు, మహా:** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ అన్నారు.శుక్రవారం కడ్తాల్ మండలం రేఖ్యా తండా గ్రామానికి చెందిన నేనావత్ రమేష్ నాయక్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ముప్పై అయిదు వేలు 35,000/ చెక్కును అందజేశారు.ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాత్లావత్ శ్రీను, కృష్ణ,పవన్,రాజు, వినోద్, నవీన్, గణేష్, వీణ, వినోద్, పాండు, రాజ్యు, వినోద్ నాయక్, నరేష్, బబ్లు, వినోద్, వీణా, మణికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**రంగారెడ్డి జిల్లా మహా:** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం వంటిదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలంలోని ఆరుట్ల, లోయపల్లి, జాపాల, తాళ్లపల్లిగూడ, చిత్తాపూర్ తదితర గ్రామాలకు చెందిన 15 మంది లబ్దిదారులకు రూ 5,91,000ల విలువైన చెక్కులను ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.



# ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

## టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

**ఆమనగల్లు, మహా:** నీటి పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలనిపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాసగౌడ్ అన్నారు. పనుల జాతర 2025 లో భాగంగా మైసిగండి గ్రామంలో ఇంకుడుగుంత ను ప్రారంభించారు..ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి జంగయ్య, మాజీ సర్పంచ్ తులసిరాం నాయక్, హీరాసింగ్ నాయక్, రెడ్యా నాయక్, రాందాస్ నాయక్, తులసిరాం, వినోద్ నాయక్, చందు, సాయికుమార్, నరేష్, సుధీర్, బిచ్య నాయక్, గోపాల్ నాయక్,ఉపాధి హామీ శ్రీను నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు




**ఆమనగల్లు, మహా :** సేవ్ హైదరాబాద్ పేరుతో బీజేపీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్మూలించేందుకు శుక్రవారం తెల్లవారుజామున ఆమనగల్లులో నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసే పోలీస్ స్టేషన్కు తరలించారు.అరెస్టులతో ఆందోళనలను అడ్డుకోలేరని, ప్రభుత్వం సమస్యలపై స్పందించాలని డిమాండ్ అరెస్టును వారు ఖండించారు.నరసింహా, లక్ష్మణ్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించాలి



**ఆమనగల్లు, మహా:** పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పోరు బాట పట్టారు. కళాశాల భవన నిర్మాణం విషయంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం విద్యార్థులతో కలిసి ఆమనగల్లు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షను జేఏసి నాయకులు పాపిశెట్టి రాము ప్రారంభించారు కళాశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి శిబిరం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి. శంకర్ మాట్లాడుతు 2001లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కాగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభించి కొనసాగిస్తున్నారు. భవనంలేని కారణంగా దశాబ్దాల కాలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి 24 ఏళ్లు గడిచినా సొంత భవనం లేకపోవడం విచారకరమన్నారు. గతంలో సొంత భవన నిర్మాణం ప్రారంభించినా వివిధ కారణాలతో అసంపూర్తిగానిలిచిపోయిందన్నారఈ ప్రాంతానికి ఎమ్మెల్యే,ప్రజాప్రతినిధులు మారుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పనులు పూర్తికావటం లేదని, స్వరాష్ట్రంలో కూడా చెట్ల కింద ఆరుబయట చదువులు కొనసాగే దుస్థితి ఉన్నది. కనీసం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. గత ప్రభుత్వం జూనియర్ కళాశాల నిర్మాణానికి కృషి చేయకుండా కాలయాపన చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తున్న పట్టించు కోవటం లేదని,ఇప్పటికైనా కాలేజీ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.డిగ్రీ కళాశాలకు కూడా సొంత భవనం నిర్మించాలని వారు కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో నాయకులు పూల శ్రీను,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్ జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఆమనగల్ డివిజన్ కార్యదర్శి కురిమిద్ద శివ,నాయకలు వినోద్, కిరణ్, సిద్ధు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలో పనుల జాతరకు రూ.3.93 కోట్లతో 1075 అభివృద్ధి పనులు



**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి జిల్లాలో పనుల జాతర 2025 ను శుక్రవారం భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రారంభించారు. జిల్లా అంతట ఎంపీడీవోలు, ఎంపీఓ లు క్షేత్రస్థాయిలో పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025ను చేపట్టినట్లు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. పల్లెలు మరిసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025 కార్యక్రమాన్ని చేపట్టినట్లు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి చిట్యాల మండలంలో 40 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులకు, 3 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, టేకుమట్ల మండలం మందలోరిపల్లిలో 20 లక్షల ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్టబోయే కొత్త పనులను ఏకకాలంలో ప్రారంభించుటకు పనుల జాతర 2025 కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. కొత్త పనులకు భూమిపూజతో చేపట్టిన అన్ని పనులు రానున్న సంవత్సరం మార్చి చివరినాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అవసరమైన గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు, గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసేటట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే పూర్తయిన పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. ఇందిరా మహిళాశక్తి ఉపాధి భరోసా కింద చేపట్టే జీవనోపాధి కార్యక్రమాలు, మహిళా సంఘాలకు కోళ్లు, పశువుల, గొర్రెల షెడ్లు, వ్యవసాయ బావుల నిర్మాణంతో పాటు పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు వంటి పనుల మంజూరు పత్రాలు అందజేశారు. ఫలవనం...వనమహోత్సవం కింద ఈత, తాటి, పండ్లతోటల పెంపకం చేపట్టే లబ్ధిదారులను గుర్తిస్తామని తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో పల్లెల్లో నూతన పనులు ప్రారంభించేందుకు... వాటిని పూర్తిచేసేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు బాటలు పడనున్నాయని, ఉపాధి హామీ కూలీలకు, స్వయం ఉపాధి పొందేవారికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరమైనదని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 1075 పనులను పనుల జాతర కార్యక్రమం ద్వారా చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం 3.93 కోట్లు అంచనా తయారు చేసినట్లు తెలిపారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ లో 375 పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ ఉపాధి పనిదినాలు చేసిన దివ్యాంగుల కుటుంబాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బందిని, భూగర్భజలాలు, చెట్ల పెంపకంలో భాగస్వాములయిన వారిని సన్మానించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ పనులు, పల్లె ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవోలు అనిత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం

## ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, మహా :** పల్లెల్లో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో పల్లెల్లో పనుల జాతర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రోజు భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రేగొండ మండలం గడిపల్లి గ్రామంలో రూ.12 లక్షలతో అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. చిట్యాల మండలం వెంకట్రావుపల్లి (సీ) గ్రామంలో రూ.5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు, చిట్యాల మండల కేంద్రంలో రూ.40 లక్షలతో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులు, రూ.3 లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపనలు చేశారు. టేకుమట్ల మండలం మందలోరిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన జీపీ బిల్డింగ్ ను కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. జీపీ ప్రాంగాణంలో కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఆ గ్రామ పంచాయతీ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి అభినందించారు. చిట్యాల మండలం జడల్పేట గ్రామంలో రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, దూత్ పల్లి గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాలల్లో కమ్యూనిటీ సోక్ పిట్ లకు సంబంధించిన మంజూరీ పత్రాలను అందజేశారు. మల్టీ పర్పస్ సిబ్బందికి ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానం చేశారు. పల్లెల్లో ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం విస్తృతంగా అభివృద్ధి పనులు చేస్తోందని, ప్రతీ ఇంటికి మౌలిక వసతులు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గ్రామాలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిధులు కేటాయించకుండా వివక్ష చూపించడంతో చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



# కాటారం భాజపా నాయకుల అక్రమ అరెస్ట్ ని ఖండిస్తున్నాం

## బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి

**కాటారం, మహా :** మార్వాడీ గో బ్యాక్ నీ ఖండిస్తూ శుక్రవారం బిజెపి పార్టీ రాష్ట్ర శాఖ సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చింది. శుక్రవారం కాటారం బిజెపి నాయకులను కాటారం పోలీసులు మా ఇంటికొచ్చి ముందస్తు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం పట్ల అరెస్ట్ అయిన బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో 'గో బ్యాక్ మార్వాడి' అనే నకిలీ ఉద్యమం నడుస్తుందని, హిందువులను విడదీయాలనే కుట్రలో భాగంగా చేస్తున్నారని అన్నారు. ఇది ఒక వర్గం వారిని ప్రోత్సహించి వారి ఓటు బ్యాంకు కొరకు ప్రత్యేకించి హిందువులను విడదీయాలనే కుట్రలో భాగంగా చేస్తున్నారని అన్నారు. ఇందులో హిందువులెవరు బాధితులు కావద్దని తెలిపారు. అదే విధంగా ఈ దేశం మన అందరిదీ అని ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా కులాలు, మతాలకతీతంగా ఉద్యోగాలు కానీ వ్యాపారాలు గాని చేసుకోవచ్చని ఇది రాజ్యాంగం మనందరికీ కల్పించిన హక్కు అని చెప్పారు. దీనిని ప్రశ్నించినందుకు బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని, అలాగే రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని బిజెపి కార్యకర్తలను భయపెట్టాలని చూస్తుందని, ఇది ఎన్నాళ్లో కొనసాగదని ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యంలో ఏదో ఒక రోజు ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు.

# నిబంధనలు తప్పక పాటించాలి

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి: మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్



**వరంగల్ మహా :** ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రులు జరుపుకోవాలని మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు, ఏఎస్పీ శుభం ప్రకాష్ ఆదేశాల ప్రకారం శుక్రవారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీలు, డీజే యజమానులతో పోలీస్ స్టేషన్ నందు సిఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత, బందోబస్తుల కొరకు గణేష్ ఆన్లైన్ నమోదు విధానాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసులు తెరమీదికి తీసుకు వచ్చారని అన్నారు. గణపతి మండపాల పూర్తి సమాచారం విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేయు విధానం: అధి https://policeportal.tspolice.gov.in/చేసి, అందులో ఈ క్రింది వివరాలను పూర్తిగా నమోదు చేయాలని కోరారు. దరఖాస్తుదారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, పోలీస్ స్టేషన్ పరిధి, విగ్రహం మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, చిరునామా, విగ్రహ ప్రతిష్ట రోజు, నిమజ్జనం చేసే రోజు, సమయం, ప్రదేశం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలు తప్పనిస రిగా నమోదు చేయాలని పేర్కొన్నారు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని చెప్పారు. మండపాలకు వినియోగించే విద్యుత్ నీ సంబంధిత శాఖ వారి అనుమతితో తీసుకోవాలని అన్నారు. అలాగైతే ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి వీలవుతుందని వివరించారు. ప్రతీ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లను వినియోగించరాదని తెలిపారు. ముఖ్యంగా మం డపాల్లో శోభాయాత్ర సందర్భంగా (డీజే) సౌండ్ సిస్టం లను ఏర్పాటు చేయడం పై పూర్తి నిషేధం విధించినట్లు తెలిపారు. ఈ సూచనలు పాటిస్తే అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రావణ్ మహేష్ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు

## సుబేదారి సీఐ రంజిత్ కుమార్

**హన్మకొండ మహా;** ఓయూ జాక్ మార్వాడి గో బ్యాక్" అంటూ వాణిజ్య దుకాణాలు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ యం రంజిత్ కుమార్ తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతలు కాపాడుటకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశామని బంద్ నేపథ్యంలో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని సీఐ తెలిపారు.

# నిందితులకు కోర్టులో శిక్ష

## పోలీసు అధికారులకు ఎస్పీ కిరణ్ ఖరే సన్మానం




**కాటారం, మహా :** మహాముత్తారం మండలానికి చెందిన ఇద్దరు నిందితులకు. గురువారం హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడటంతో పాటు, కీలకమైన కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా పనిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జునరావు, మహాముత్తారం ఎస్సై మహేంద్ర కుమార్, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ ASI వెంకన్న, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ రమేష్ ను శుక్రవారం. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే మెమంటోలు అందజేసి, ఘనంగా సన్మానించి అభినందించారు. మహా ముత్తారం మండల పరిధిలో మార్చి నెలలో మహబూబ్ పల్లి కి చెందిన అర్నేని నరేష్, అనే వ్యక్తి మహిళను అత్యాచార చేసిన కేసులో 10 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష , మరియు ఇదే నెలలో కనకనూరు గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య, అను వ్యక్తి మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష, మరియు 25వేల రూపాయల జరిమానా, అలాగే ఏప్రిల్ నెలలో మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడైన గౌరవేణి అర్జున్ అను వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 15 వేల రూపాయల జరిమానా విధించడం అయినది. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో ఎవరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, తప్పు చేస్తే చట్ట పరంగా శిక్ష నుంచి తప్పించుకోలేరని అన్నారు. క్షణికావేశంలో గాని మద్యం మత్తులో గాని నేరాలకు పాల్పడి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. ఆలాగే పోలీసు అధికారులు భవిష్యత్తులో కేసుల నుంచి నిందితులు తప్పించుకోకుండా, సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.



### సహకార పరపతి సంఘంలలో

# ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు పీక కిరణ్

**కాటారం, మహా :** కాటారం డివిజన్ పరిధి లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్) లు అవినీతి మయమైనట్లు తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు పీక కిరణ్ ఆరోపించారు. శుక్రవారం కాటారంలో పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ మాట్లాడుతూ కాటారం డివిజన్ పరిధిలో గల మహాదేవపూర్, మహాముత్తారం, తాడిచర్ల, పిఎసిఎస్ లలో వరి ధాన్యం విక్రయంలో తాలు పేరుతో రైతుల పొట్ట కొట్టారని తెలంగాణ ప్రజా ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల దగ్గర తాలు పేరుతో ఒక క్వింటాలుకు సుమారుగా 8 కేజీల వరకు కటింగ్ చేశారు. సన్న వడ్ల కొనుగోలులోని బోనసులు గ్రామ స్థాయిలో రైతుల ఖాతాలోనే జమ కాలేదని పీక కిరణ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీలోనే బ్యాంకులో ఉన్నటువంటి సీఈఓ తమ దగ్గరి వాళ్లకు తప్ప, మిగతా రైతులకు ప్రభుత్వానికి నివేదిక పంపకపోవడం వలన చాలామంది రైతులు రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంబంధిత బ్యాంకుల పైన అందులోని పనిచేసే సీఈవోలు నిర్లక్ష్యం వహించారు. వర్షాకాలం సీజన్ నుండి యూరియా బస్తాలు రైతులకు అందుబాటులో లేకుండా ప్రైవేటు ఫెర్టిలైజర్ల షాపుల తో కుమ్మక్కైనటువంటి బ్యాంకు సీఈఓ లను తొలగిస్తూ, వాళ్లపైన ఉన్నత స్థాయిలో విచారణ జరిపించాలని కిరణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో భారత ఐక్య యువజన సమాఖ్య (యువైఎఫ్ఐ) అక్కల బాపు యాదవ్, ముదిరాజు మహాసభ జిల్లా నాయకులు అక్కినవేణి సమ్మయ్య, యాదవ్ మహాసభ జిల్లా నాయకులు పంచిక మల్లేష్ యాదవ్. దళిత నాయకులు కన్నూరి సారయ్య. తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరంలో శుభానందదేవికి ఘనంగా లక్ష పుష్పార్చన



**కాటారం మహా :** రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాలేశ్వరం లోని శుభానంద అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. శుభానందదేవి అమ్మవారికి ప్రత్యేక అభిషేకములు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల రామాచారి, ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ, అర్చక స్వాములు వెల్డి శ్యామ్ లు శుబానందా దేవి విగ్రహానికి పసుపు, తెలుపు, మెరున్ రంగుల చామంతి పూలు, కనుకాంబరాలు, మల్లెపూలు వివిధ రకాల లక్ష పుష్పాలతో అర్చన నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు శ్రీ లలితా సహస్రనామ పారాయణము చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు భక్తులు పాల్గొన్నారు.

**ఆలయంలో ఉంటే పుష్పార్చన చూసి ఉండే వారం:**

శుక్రవారం జరిగిన లక్ష పుష్పార్చన సామూహిక లలితా సహస్రనామ కార్యక్రమం శుభానంద దేవి ఆలయ ప్రాంగణంలో మహిళలు కూర్చునేందుకు అవకాశమిస్తే బాగుండేదని మహిళలు పలువురు అభిప్రాయపడ్డారు. పారాయణం చేసే మహిళలందరినీ కళ్యాణమంటపంలో కూర్చోబెట్టారు. ఫలితంగా అమ్మవారి లక్ష పుష్పార్చన చూడలేకపోయామని కనీసం అమ్మవారి అక్షింతలతో ఆశీర్వచనం చేయలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రాంతాల నుండి వ్యయప్రయాసుల కొర్చి లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చినట్లు మహిళలు తెలిపారు. అమ్మవారి ఆలయంలో కూర్చొని పారాయణం చేస్తే తమకు శాంతన భావం కలిగేదని అన్నారు.

# వరదలు తట్టుకునేలా స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం


## నగర మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ నగరంలో భారీ వరదలు తట్టుకోవడానికి అనువుగా స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో శుభ్ కన్సల్టెన్సీ వారి ద్వారా స్ట్రాం వాటర్ డ్రైన్ ప్రాథమిక డిజైన్, ఎస్టిమేట్ పై నిర్వహించిన దృశ్య మాధ్యమ ప్రదర్శన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరం లో భారీ వర్షాల వల్ల నగరం ముంపునకు గురికాకుండా లైన్ విభాగాలైన ఇరిగేషన్, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు శానిటేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కన్సల్టెంట్ వారు ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ ప్రదర్శనను తిలకించి మాట్లాడుతూ బల్దియా వ్యాప్తం గా స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు తో పాటు బాటిల్ నెక్ ల ఏర్పాటు తో పాటు సమస్యాత్మకం గా ఉన్న ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురయ్యే ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత క్రమం లో డ్రైన్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని లైన్ అంచనాలు తయారు చేయాలని, సమగ్ర సమాచారం తో అన్ని అంశాలను క్రోడీకరించి తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఏం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ , ఈ ఈ లు రవికుమార్, సంతోష్ బాబు, ఇరిగేషన్ ఈ ఈ శంకర్ చౌహాన్, డి ఈ లు హర్షవర్ధన్, మధుసూదన్, డి ఈ లు, ఏ ఈ లు, కన్సల్టెంట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్


## చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ మహా;** వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలిపారు. శుక్రవారం వరంగల్ నగరం లోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ప్రగతిని వివరించారు. 1995లో ప్రారంభమైనప్పటి నుండి ఎదురైన సవాళ్లను అధిగమించి బ్యాంకును దినదినాభివృద్ధి చేసుకుంటూ వచ్చామని తెలిపారు. మొదట 5 కోట్లతో ప్రారంభమైన ఈ బ్యాంక్ ప్రస్తుతం 400 కోట్ల టర్నోవర్తో ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు 10శాఖలను ఏర్పాటు చేశామని, వచ్చే 5 సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంక్ శాఖలను విస్తరించాలని సంకల్పించామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా సహకార స్ఫూర్తితో అభివృద్ధి చేస్తామని బ్యాంక్ తో రాజకీయం చేయకుండా 6 సార్లు గెలిచి సేవ చేసే అవకాశం కలిగిందని ఓడిపోయిన వారినీ కలుపుకొని ముందుకు వెళ్తామని ప్రదీప్ రావు పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యాపార వర్గాలను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయనివ్వమని, మహిళలకు కూడా రుణాలు అందించే దిశగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామన్నారు.

# ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టే కార్యక్రమాలకు అనుమతులు లేవు

## మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు



**వరంగల్ మహా;** మార్వాడి గో బ్యాక్ అనే నినాదంతో శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) జాక్ నాయకులు రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా కొన్ని వ్యాపార దుకాణాలు, మార్కెట్లు బంద్ పాటించడం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టవలసిందిగా వారు తెలుపడంతో మట్టేవాడ పి ఎస్ పరిధిలోని డాల్ఫిన్ వీధిలోని సెల్ ఫోన్ రిపేర్ షాపులు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కొందరు స్థానికులు తెలిసి తెలియక జాక్ నాయకుల పిలుపుకు స్పందించి సుమారు 21 మందితో మొబైల్స్ రిపేరింగ్ అసోసియేషన్ సభ్యులు మార్వాడిస్ గో బ్యాక్ అనే బ్యానర్లతో వారి వీధిలోనే ఒక శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. దీంతో పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకొని ముందస్తు చర్యగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి వారికి కౌన్సెలింగ్ చేయడం జరిగిందని మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి ప్రదర్శనలకు కుల, మత, వర్ణ, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టే ఎటువంటి కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వడం జరగదని, అలాగే ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ముఖ్యంగా మార్వాడీలు, ఇతర ప్రాంతీయ మైనారిటీ సమూహాల భద్రతకు అండగా ఉంటామని సీఐ తెలిపారు. ఈ విషయం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం సాయంత్రం స్పెషల్ పార్టీ సిబ్బంది తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎస్సైలు సాంబయ్య, శివకృష్ణ, లచ్చయ్య, రాజేందర్, మహిళా పోలీసుల తో కలిసి సుమారు 50 మందితో మట్టవాడ పరిధిలోని ఎస్.వి.ఎన్ రోడ్, పాపయ్యపేట చమన్, బట్టల బజార్, డాల్ఫిన్ గల్లి, జే.పి.ఎన్ రోడ్, దుర్గేశ్వర స్వామి టెంపుల్ వీధి, మండి బజార్, పోచమ్మ మైదాన్, గోపాలస్వామి గుడి, ఎంజీఎం సర్కిల్ మీదుగా బల్దియా కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి శాంతి భద్రతలకు విగాథం కలిగించే ఎవరిని ఉపేక్షించేది లేదని ఈ విషయంలో అన్ని పార్టీలు వర్గాలు వ్యాపారస్తులు పోలీసు వారికి సహకరించి రాబోయే గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకునేలా సహకరించాలని సీఐ కరుణాకర్ రావు కోరారు.

# శ్రీ ధన మైసమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు



**వరంగల్ మహా;** వరంగల్ నగరం లోని మెట్లబావి శ్రీ ధన మైసమ్మ దేవాలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో అమ్మవారి శ్రీ చక్రానికి తామెర పుష్పాలతో అలంకరించి అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ధన మైసమ్మ అమ్మవారి ప్రతిష్ట చేపట్టినప్పటి నుండి ఆలయ అధ్యక్షులు తోట బాబన్న సతీమణి, తోట సంధ్య అమ్మవారిని వివిధ రూపాల్లో ముగ్ధ మనోహరంగా అలంకారము చేసి భక్తుల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు తోట బాబన్న మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అమ్మేవారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు పూజలు నిర్వహించబడుతున్నాయని, ముఖ్యంగా స్థానిక ప్రజలు, దాతలు ఆలయ అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్నారని, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా శ్రీ ధన మైసమ్మ తల్లి భక్తుల పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతున్నదని బాబన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తోట బాబన్న, కార్యవర్గ సభ్యుల తో పాటు మోదుగుల వాణి శ్రీ అనిత, శోభ, పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# అప్పగించిన పనులను పోలీసులు సక్రమంగా నిర్వర్తించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ మహా;** పోలీస్ అధికారులకు అప్పగించిన పనులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సింగ్ తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లు పదోన్నతి పొందిన రమేష్, కుమార్ స్వామి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాల పై నక్షత్ర చిహ్నాలు అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పనిచేసి ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. సి. ఆర్. బి ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ ముష్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**



**రంగారెడ్డి జిల్లా మహా:** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడంతో పాటు సోమవారం నుండి ఇంటింటికి జ్వరాల సర్వేను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి పారిశుద్ధ్యం వనమహోత్సవం, త్రాగు నీటి వసతి ఇందిరమ్మ ఇళ్ల పై ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే చేపట్టాలని అన్నారు. వైద్య అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న మున్సిపాలిటీ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామాలలో, మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం పనులు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఆయిల్ బాల్స్ ను నీరు నిలిచి ఉన్నచోట వేయాలన్నారు. ట్యాంకులలో నిల్వ ఉన్న నీటి మొత్తాన్ని పారవేయాలి అన్నారు. ఓ.హెచ్.యస్.ఆర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు బ్లీచింగ్, క్లోరినేషన్ తో శుభ్రం చేసి కొత్త నీటిని నింపాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని అన్నారు. వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామాలలో మున్సిపల్ పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలతో సమన్వయంతో పంచాయతీ, మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామంలో అవసరమైన పారిశుద్ధ్య పనులకు చర్యలు చేపట్టాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. వర్షానికి పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పోల్స్ గుర్తించి మరమ్మత్తులు చేయించాలని ట్రాన్స్ కో అధికారులకు తెలిపారు. గ్రామాలలో పాఠశాలలో, అంగన్ వాడి కేంద్రాలలో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో నివసించే ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడాలన్నారు. వర్షానికి డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలన్నారు. వర్షం నీరు నిలువ ఉండకుండా ముందుకు ప్రవహించేలా డ్రైనేజీలు చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో పర్యటించి పైప్ లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. వన మహోత్సవం పై సమీక్షిస్తూ జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించేందుకు శాఖల వారీగా లక్ష్యాలను ఈ నెల 31వ తేదీ లోపు ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షిస్తూ గ్రౌండింగ్ చేసి బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చిన ఇండ్లకు పేమెంట్ చేయాలని, త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో పొలాల పండగ సంబరాలు

**గ్రామీణ ప్రాంతాల్లో ఎద్దులకు ప్రత్యేక పూజలు**

**ఆదిలాబాద్ మహా :** గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే పొలాల పండుగ ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈయేడు కూడా ఉత్సాహంగా సాగింది. మంచిగా పంటలు పండాలని భూమాతకు, పొలాలకు,పశువులకు కృతజ్ఞతలు తెలుపుతూ వాటిపై అభిమానాన్ని చాటుకునే పండగగా రైతులు చెప్పుకుంటారు. శుక్రవారం జిల్లాలోని పలు గ్రామాల్లో రైతులు పండుగను ఘనంగా వేడుకగా జరుపుకున్నారు. భోరజ్ మండలం మాండగడ గ్రామం లో ఎద్దులను కడిగి, జూళ్ళు వేసారు. రంగు రంగుల బెలూన్లతో అలంకరణ చేసి, గ్రామం లోని హనుమాన్ ఆలయం,పోచమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయించారు. అనంతరం నైవేద్యం సమర్పించి హారతులిచ్చారు, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ పార్వతి పరమేశ్వరులను ప్రార్థించారు. తరువాత పిండివంటలు, బూరెలు, పాయసంతో అందరూ భోజనాలు చేసి ఆనందంగా పండుగ జరుపుకున్నారు.జైనథ్ మండలం కాప్రి గ్రామంలోను పొలాల పండగను సంబరంగా చేసుకున్నారు.ఉదయాన్నే రైతులు తమ ఎద్దులను చెరువులో శుభ్రంగా కడిగి రంగులతో ముస్తాబు చేసారు. గ్రామంలోని సెంటర్ వద్ద అన్ని ఎడ్ల ప్రదర్శన ఆకట్టుకుంది. బేల మండలంలోని బెదోడా గ్రామంలో ఎడ్ల కొమ్ములకు రంగులు దిద్ది, కాళ్లకు గజ్జలు కట్టి, రంగు రంగుల దుస్తులు ధరించి అందంగా ముస్తాబు చేశారు. అనంతరం గ్రామ దేవతల ఆలయాల చుట్టూ తిప్పి ప్రత్యేక పూజలు చేశారు.డప్పు చప్పులు, భజనలా నడుమ ఎడ్లను ఊరేగించారు.తలమడుగు మండలంలోని రుయ్యాడి ,సుంకిడి , బరంపూర్ గ్రామాల్లో బసవన్నలను గ్రామ సమీపంలో గల వాగులో శుద్ధిచేసి రంగురంగుల దుప్పట్లతో ముస్తాబు చేసారు. జూళ్ళు గజ్జలు మువ్వలతో ప్రత్యేక అలంకరణ చేశారు. దేవాలయాల చుట్టూ తిప్పుతూ పార్వతీ పతి హర హరహర మహాదేవ శంభో అంటూ నినాదాలు చేస్తూ రైతులు సందడి చేశారు.



## భూమికి పూజ

పంట తొలి మొక్కను ఇంటికి తీసుకువచ్చి మహిళలు పసుపు, కుంకుమలు అర్పించి పూజలు చేశారు. గడపల వద్ద ముగ్గులు వేసి, గుమ్మాలకు మోదుగ తోరణాలు వేలాడదీసి అలంకరించారు. పాయసాన్ని భూమాతకు నైవేద్యంగా పెట్టి పాడి పంటలతో తమను దీవించమని పూజలు చేసారు.

## ఎద్దుల ముస్తాబు

వ్యవసాయంలో రైతుకు సాయం చేసేది ఎద్దు. ఇప్పుడు ట్రాక్టర్లు రంగ ప్రవేశం చేసినా ఎద్దుకు రైతుకు ఏనాటినుండో విడదీయరాని అనుబంధం. సంవత్సరమంతా తమకు బాసటగా నిలుస్తూ పొలాల్లో కష్టపడి తోడ్పడే పశువులపై అభిమానంతో వాటి రుణం తీర్చుకోవడం కోసం ఈ పండగ రోజు ప్రత్యేక పూజలు చేస్తారు. వాటికి రంగురంగుల మాలలు, గజ్జెలతో అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామ ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించి పూజ అనంతరం నైవేద్యం సమర్పించి మేత పెట్టి, వాటికి విశ్రాంతినివ్వడం ఆనవాయితీ.

> **ఎద్దు మా సోపతి**
>
> ఇప్పుడు ఎన్నిరకాల యంత్రాలు వచ్చినా ఎద్దు లేందే ఎవుసం లేదు. ఇది మాముత్తాత , తాత, అయ్య చెప్పిన మాట .అదే నేను పాటిస్తున్న నా కొడుకులకు కూడా చెప్తున్నా. మాలాంటి రైతులకు ఎద్దుతోనే జీవనం. చేండ్లు, పొలాల్లో అది మా సోపతి.కొట్టినా ఓర్చుకుంటది.కష్టపడి పని చేస్తది. అందుకే మా ఎడ్లంటే మాకు ఎంతో ఇష్టం ఎంతో అభిమానం.
>
> - రమాకాంత్ , రైతు, రుయ్యాడి



## జన్నారం నటరాజ కళాక్షేత్రం విద్యార్థులకు ' ఢీ 20'లో అవకాశం

**జన్నారం మహా :** ఈటీవీలో ప్రసారమయ్యే అత్యంత ప్రతిష్టాత్మకమైన డాన్స్ రియాలిటీ షో 'డి 20'లో జన్నారం నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు సత్తా చాటారు. ఈ కార్యక్రమం కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎంపికల్లో జన్నారంకు చెందిన ముగ్గురు విద్యార్థులు తుది జాబితాలో స్థానం సంపాదించారు. ఈ విషయాన్ని నటరాజ కళాక్షేత్రం మాస్టర్ నర్మద గౌడ్ వెల్లడించారు. నటరాజ కళాక్షేత్రంలో శిక్షణ పొందుతున్న సహస్ర గౌడ్, యశోద వర్షిని, యశోద మోక్షిత్ లు డాన్స్ మాస్టర్ శశి బృందానికి చెందిన రాజనందిని టీంలో ఎంపికయ్యారు. నిష్ణాతులైన న్యాయ నిర్ణేతల సమక్షంలో జరిగిన కఠినమైన పోటీల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి వీరు ఈ అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునేందుకు లభించిన ఈ అవకాశం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈటీవీ నిర్వహించే ఢీ కి ఎంపికవ్వడం తమ విద్యార్థుల కృషికి, శిక్షణకు లభించిన గుర్తింపు అని నర్మద గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను, వారికి తర్ఫీదునిచ్చిన మాస్టర్ నర్మద గౌడ్‌ను పలువురు ప్రముఖులు, కళాభిమానులు, స్థానికులు అభినందించారు. ఈ విజయం జన్నారం ప్రాంతానికి, ఇక్కడి కళా సంస్థలకు గర్వకారణం అని పేర్కొన్నారు.

# గణేష్ చతుర్థిని సంతోషంగా జరుపుకోవాలి

**మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా మహా:** రొక్కం సత్తిరెడ్డి గార్డెన్‌లో అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు. రంగారెడ్డి జిల్లా, తుక్కుయంజల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్‌లో శుక్రవారం గణేష్ విగ్రహాల శాంతియుత ప్రతిష్టాపన, నిమజ్జనం కోసం, ఆదిభట్ల సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజ్, హాజరు కావడం జరిగింది. అనంతరం డిసిపి మాట్లాడుతా... తుర్కయంజాల్ మున్సిపాలిటీలో సమన్వయ సమావేశం నిర్వహించడాన్ని ఆమె అభినందించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు సురక్షితంగా, ఆనందదాయకంగా గణేష్ చతుర్థి పండుగను జరుపుకునేలా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణేష్ చతుర్థి నిర్వహించడానికి సహకార ప్రయత్నాలు, పండుగను సమర్థవంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు నా ప్రాణంగా ఉండాలని, పండుగను




ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డిసిపి అన్నారు. ఆదిభట్ల సీఐ రవికుమార్ గణేష్ పండల్ నిర్వాహకులను ఉద్దేశించి ప్రసంగించారు. పండుగ సందర్భంగా భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారిని కోరారు. వేడుక సజావుగా, శాంతియుతంగా జరిగేలా అన్ని మార్గదర్శకాలు, నిబంధనలను పాటించడం, ఈ యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకంగా చెప్పారు. ఈ సమావేశంలో ట్రాఫిక్, విద్యుత్, మున్సిపల్, ఆరోగ్యం, అగ్నిమాపక సేవలు సహా వివిధ విభాగాలకు చెందిన కీలక అధికారులు, ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో ఎమ్మెల్సీ దండే విఠల్ తనిఖీ

**కొమురం భీం ఆసిఫాబాద్ మహా :** కేబీ ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, వంటశాల, విద్యార్థుల వసతి గదులను పరిశీలించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు.విద్యార్థులు పొందుతున్న విద్యా ప్రమాణం, భోజన నాణ్యత, వసతి గృహాల పరిస్థితి వంటి అంశాలను ఎమ్మెల్సీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ, వారికి అందుతున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. పాఠశాలలో తలెత్తుతున్న సమస్యలపై ఉపాధ్యాయులు, విద్యార్థులతో చర్చించిన ఎమ్మెల్సీ విఠల్, ప్లేయింగ్ సామగ్రి కొరత, సోలార్ ప్యానెల్స్ లోపాలు వంటి విషయాలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫోన్ ద్వారా ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చి సమస్యలను తొందరగా పరిష్కరించమని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీతో పాటు మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలకు సౌకర్యాలు

**రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ గనుల శాఖామంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల, మహా :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తూ, కోట్ల రూపాయల వ్యయంతో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యాలయాలను తీర్చిదిద్దుతూ సౌకర్యాలు కల్పిస్తున్నామని, కాళేశ్వరం ప్రాజెక్ట్ కరకట్ట మీదుగా వస్తున్న వరదలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ గనుల శాఖామంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ముందుగా కోటపల్లి మండలంలోని దేవరవాడ గ్రామంలో సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ప్రారంభించి, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన అనంతరం. కొల్లూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తుందని, గ్రామ పంచాయతీల పరిధిలో 32 లక్షల రూపాయల వ్యయంతో పంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రం నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు నిధులు కేటాయించామన్నారు. డిగ్రీ కళాశాల కోసం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసామని, 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు అత్యున్నత స్థాయి విద్యను అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని గుర్తు చేశారు. గ్రామాలలో సోలార్ హైమాస్ లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాల్లోని ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కాళేశ్వరం కరకట్టలు దాటి వస్తున్న వరదలను అరికట్టేందుకు చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు. నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో ఆలస్యం ఉండదని స్పష్టం చేశారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు పంపిణీ చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.



# వరదలు తట్టుకునేలా స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం

**నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ నగరంలో భారీ వరదలు తట్టుకోవడానికి అనువుగా స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో శుభ్ కన్సల్టెన్సీ వారి ద్వారా స్ట్రాం వాటర్ డ్రైన్ ప్రాథమిక డిజైన్,ఎస్టిమేట్ పై నిర్వహించిన దృశ్య మాధ్యమ ప్రదర్శన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరం లో భారీ వర్షాల వల్ల నగరం ముంపునకు గురికాకుండా లైన్ విభాగాలైన ఇరిగేషన్, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు శానిటేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కన్సల్టెంట్ వారు ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ ప్రదర్శనను తిలకించి మాట్లాడుతూ బల్దియా వ్యాప్తం గా స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు తో పాటు బాటిల్ నెక్ ల ఏర్పాటు తో పాటు సమస్యాత్మకం గా ఉన్న ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురయ్యే ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత క్రమం లో డ్రైన్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని లైన్ అంచనాలు తయారు చేయాలని, సమగ్ర సమాచారం తో అన్ని అంశాలను క్రోడీకరించి తయారు చేయాలన్నారు.

# టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో డిఎంహెచ్వో

**వరంగల్ మహా;** జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి కార్యాలయంలో డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభయాన్ జిల్లాలో టీబి వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి తెమడ ద్వారా, ఎక్సరే ద్వారా ,పరీక్షలు నిర్వహించి ఫలితాలను నిశ్చయ్ పోర్టల్ లో నమోదు చేసి తగు చికిత్సలు అందించాలని ఉద్యోగులకు సిబ్బందికి సూచించారు.

# పాఠశాలల్లో మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ మహా;** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధిపై ప్రిన్సిపల్స్, కమిటి చైర్మన్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జడ్పీ సీఈవో ఇంచార్జ్ డిఆర్డిఓ రాంరెడ్డి ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి శ్రీధర్ సుమన్ పాల్గొని పాఠశాలల మౌలిక వసతుల ఏర్పాట్లపై సమీక్షించడమైనది. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 10 జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు సదుపాయాల తీరు ఎలా ఉంది అనేది ప్రిన్సిపల్స్, కమిటీ చైర్మన్ లను అడిగి తెలుసుకుని ఏర్పాట్లకు ప్రభుత్వం నుండి. రూ .1.36 కోట్ల రూపాయలను ప్రిన్సిపాల్ ఎకౌంట్స్ కి బడ్జెట్ కేటాయించడం జరిగిందని, ఈ బడ్జెట్ ను కమిటీ సభ్యులు ,కళాశాల ప్రిన్సిపల్స్ సహకారంతో కళాశాల అభివృద్ధి మౌలిక వసతుల ఏర్పాట్లు తదితర మౌలిక వసతుల పూర్తి కి ఇంజనీరింగ్ అధికారులతో ముందస్తు ప్రణాళికల ఆమోదం తో దసరా వరకు కళాశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు పూర్తి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రిన్సిపల్స్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లను ఆదేశించారు. మౌలిక వసతులు ఏర్పాటుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన క్రమశిక్షణ తో పాటు ఉన్నతమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



# మాడిఫైడ్ సైలెన్సర్ల ధ్వంసం

**కొమురం భీం ఆసిఫాబాద్ మహా :** బైక్‌లకు నిబంధనలకు విరుద్ధంగా మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చి శబ్ద కాలుష్యం సృష్టిస్తున్న వారిపై ఇకపై కఠిన చర్యలు తప్పవని ఏఎస్పీ చిత్తరంజన్ హెచ్చరించారు.శుక్రవారం సాయంత్రం జిల్లా లోని వాంకిడి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి సుమారు 50 బైక్‌ల మాడిఫైడ్ సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని, వాహనాల్లో అనుమతి లేని మార్పులు చట్టపరమైన నేరమని,ఇలాంటి వాటిని ఉపయోగించే వారిపై వాహనాల స్వాధీనం, క్రిమినల్ కేసులు నమోదు వంటి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆయన డ్రైవర్లను హెచ్చరిస్తూ,ప్రజా భద్రత, శాంతి భద్రతల కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఉల్లంఘనలకు క్షమాభిక్ష ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు బాలాజీ వరప్రసాద్, సత్యనారాయణ, రమేష్, సంజయ్, ఎస్ఐలు మధుకర్, చంద్రశేఖర్, ఉదయ్‌కిరణ్‌తో పాటు భారీగా పోలీసులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్

**చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**వరంగల్ మహా;** వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలిపారు. శుక్రవారం వరంగల్ నగరం లోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ప్రగతిని వివరించారు. 1995లో ప్రారంభమైనప్పటి నుండి ఎదురైన సవాళ్లను అధిగమించి బ్యాంకును దినదినాభివృద్ధి చేసుకుంటూ వచ్చామని తెలిపారు. మొదట 5 కోట్లతో ప్రారంభమైన ఈ బ్యాంక్ ప్రస్తుతం 400 కోట్ల టర్నోవర్తో ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు 10శాఖలను ఏర్పాటు చేశామని, వచ్చే 5 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా బ్యాంక్ శాఖలను విస్తరించాలని సంకల్పించామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా సహకార స్ఫూర్తితో అభివృద్ధి చేస్తామని బ్యాంక్ తో రాజకీయం చేయకుండా 6 సార్లు గెలిచి సేవ చేసే అవకాశం కలిగిందని ఓడిపోయిన వారినీ కలుపుకొని ముందుకు వెళ్తామని ప్రదీప్ రావు పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యాపార వర్గాలను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయనివ్వమని, మహిళలకు కూడా రుణాలు అందించే దిశగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ సేవలను మరింత విస్తరిస్తామని చైర్మన్ స్పష్టం చేశారు.



# స్పోర్ట్స్ స్కూల్ పనులు త్వరగా పూర్తిచేయాలి

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హన్మకొండ మహా;** ఈ నెల 31వ తేదీ నాటికి హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా నిర్వహించనున్న స్పోర్ట్స్ స్కూల్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కుడా కార్యాలయంలో హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సౌకర్యాల కల్పన పై కుడా చైర్మన్ వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ లో చేస్తున్న సౌకర్యాలు, వాటి పనుల పురోగతి, స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభోత్సవం, ఏర్పాట్లు తదితర అంశాలపై ఎమ్మెల్యేలు, కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్, స్పోర్ట్స్, ఆర్ అండ్ బీ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మంచి వసతులు కలిగిన పాఠశాలగా ఉండాలని, వరంగల్ స్పోర్ట్స్ స్కూల్ బాగుందని విద్యార్థులు చాటిచెప్పే విధంగా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 31లోగా స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు సంబంధించిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పనకు సంబందించిన అన్ని పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ లో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఆలస్యం చేయొద్దని అన్నారు.

# నిబంధనలు తప్పక పాటించాలి

**ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి: మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్**

**వరంగల్ మహా :** ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రులు జరుపుకోవాలని మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు, ఏఎస్పీ శుభం ప్రకాష్ ఆదేశాల ప్రకారం శుక్రవారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీలు, డీజే యజమానులతో పోలీస్ స్టేషన్ నందు సిఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత, బందోబస్తుల కొరకు గణేష్ ఆన్లైన్ నమోదు విధానాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసులు తెరమీదికి తీసుకు వచ్చారని అన్నారు. గణపతి మండపాల పూర్తి సమాచారం విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేయు విధానం: అధి https://policeportal.tspolice.gov.in/చేసి, అందులో ఈ క్రింది వివరాలను పూర్తిగా నమోదు చేయాలని కోరారు. దరఖాస్తుదారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, పోలీస్ స్టేషన్ పరిధి, విగ్రహం మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, చిరునామా, విగ్రహ ప్రతిష్ట రోజు, నిమజ్జనం చేసే రోజు, సమయం, ప్రదేశం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని పేర్కొన్నారు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని చెప్పారు. మండపాలకు వినియోగించే విద్యుత్ నీ సంబంధిత శాఖ వారి అనుమతితో తీసుకోవాలని అన్నారు. అలాగైతే ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి వీలవుతుందని వివరించారు. ప్రతీ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లను వినియోగించరాదని తెలిపారు. ముఖ్యంగా మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా (డీజే) సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేయడం పై పూర్తి నిషేధం విధించినట్లు తెలిపారు. ఈ సూచనలు పాటిస్తే అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రావణ్ మహేష్ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు

**సుబేదారి సీఐ రంజిత్ కుమార్**

**హన్మకొండ మహా;** ఓయూ జాక్ మార్వాడి గో బ్యాక్" అంటూ వాణిజ్య దుకాణాలు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ యం రంజిత్ కుమార్ తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతలు కాపాడుటకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశామని బంద్ నేపథ్యంలో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని సీఐ తెలిపారు.



# మెగాస్టార్ బర్త్‌డే..

## కేక్ కట్ చేయించిన రామ్‌చరణ్

తండ్రే తనకు ఇన్‌స్పిరేషన్ అంటున్నాడు మెగా హీరో రామ్‌చరణ్. నేడు (ఆగస్టు 22) చిరంజీవి 70వ పుట్టినరోజు. ఈ సందర్భంగా తండ్రితో కేక్ కట్ చేయించి, బర్త్‌డే సెలబ్రేట్ చేశాడు చరణ్. తండ్రి పాదాలకు నమస్కరించి ఆయన్ను మనసారా హత్తుకున్నాడు. అనంతరం చిరంజీవికి కేక్ తినిపించాడు. అందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకున్నాడు. నాన్నా.. ఈరోజు కేవలం నీ పుట్టినరోజు మాత్రమే కాదు. నీలాంటి మనిషిని సెలబ్రేట్ చేసుకునే రోజు. నా హీరో, నా గైడ్, నా ఇన్‌స్పిరేషన్.. అన్నీ నువ్వే! నా ప్రతి విజయం, నేను పాటించే విలువలన్నీ నీ నుంచి వచ్చినవే.. 70 ఏళ్ల వయసు వచ్చినా నీ మనసు మాత్రం చిన్నపిల్లాడిలా మారిపోతోంది. నువ్వు సంపూర్ణ ఆరోగ్యంతో, సుఖ సంతోషాలతో మరెన్నో యేళ్లు గడపాలని కోరుకుంటున్నాను. ఉత్తమ తండ్రిగా ఉన్నందుకు థాంక్యూ నాన్న.. అంటూ రామ్‌చరణ్ ఎమోషనల్ అయ్యాడు.

## సంచలన దర్శకుడు, నటుడితో

# కీర్తి సురేష్ సినిమా

నటి కీర్తి సురేష్ చిన్న బ్రేక్ తర్వాత మళ్లీ నటించడానికి సిద్ధమవుతున్నారు. ఇంతకుముందు పలు భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించిన బ్యూటీ, తమిళంలో మంచి విజయాన్ని సాధించిన తెరి చిత్ర హిందీ రీమేక్‌తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈమె అక్కడ బేబీ జాన్‌గా విడుదలైన ఆ చిత్రంతో మంచి గుర్తింపుని తెచ్చుకున్నారు. అయితే హిందీలో మరో అవకాశం మాత్రం రాలేదు. అదే సమయంలో తన చిరకాల మిత్రుడిని పెళ్లి చేసుకుని సంసార జీవితంలోకి అడుగు పెట్టారు. ఆ తర్వాత ఏ భాషలోనూ మరో చిత్రంలో నటించలేదు. ఇది ఆమె కావాలని తీసుకున్న బ్రేకా లేక అవకాశాలు రాక అన్నది తెలియదు గానీ, సామాజిక మాధ్యమాల్లో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటున్నారు. ప్రత్యేకంగా ఫోటో సెషన్ ఏర్పాటు చేసుకుని మరి అందమైన ఫోటోలను తీయించుకొని వాటిని సామాజిక మాధ్యమాలలో విడుదల చేస్తూ అభిమానుల్ని ఆనంద పరుస్తున్నారు. కాగా తాజాగా తమిళంలో కొత్త చిత్రానికి కమిట్ అయినట్లు సమాచారం. విశేషం ఏమిటంటే సంచలన దర్శకుడు, నటుడు మిష్కిన్‌తో కలిసి ఈ కొత్త చిత్రంలో నటించడానికి కీర్తి సురేష్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. అయితే, ఈ చిత్రానికి ఆయన కథ మాత్రమే అందించడమే కాకుండా కీర్తి సురుష్‌తో కలిసి నటించబోతున్నట్లు తెలుస్తోంది. డిటెక్టివ్, పిశాచి వంటి హిట్ సినిమాలకు దర్శకుడిగా ఆయన పనిచేశారు. రీసెంట్ గా వచ్చిన డ్రాగన్ సినిమాలో ప్రొఫెసర్‌గా మిష్కిన్ నటన తెలుగువారికి కూడా నచ్చింది. ఆపై చాలా సినిమాల్లో నటుడిగా మెప్పించారు. కాగా వారిద్దరి కలిసి నటించనున్న క్రేజీ చిత్రానికి దర్శకుడు ఎవరు ? కథ ఎలా ఉంటుంది? ఏ చిత్ర నిర్మాణ సంస్థ నిర్మించనుంది, ఇతర నటీనటులు సాంకేతిక వర్గం ఎవరు ? వంటి వివరాలు త్వరలో వెలువడే అవకాశం ఉందన్నారు. కాగా ఈ భామ ఇంతకుముందే నటించడానికి అంగీకరించిన రివాల్వర్ రీటా, కన్నివెడి చిత్రాలు నిర్మాణంలో ఉన్నాయి. ఈ రెండు ఉమెన్ సెంట్రిక్ కథాచిత్రాలు అన్నది గమనార్హం.





# రామ్ కొత్త సినిమా.. రిలీజ్ డేట్ ఎప్పుడంటే?

స్కంద, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో డిజాస్టర్స్ ఎదుర్కొన్న హీరో రామ్.. మాస్ పక్కనబెట్టేశాడు. క్లాస్ సినిమా చేశాడు. అదే 'ఆంధ్ర కింగ్ తాలుకా'. ట్రెండింగ్ బ్యూటీ భాగ్యశ్రీ హీరోయిన్. ఇదివరకే ఓ మెలోడీ పాట రాగా దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఇప్పుడు రిలీజ్ తేదీని ప్రకటించారు. ఈ ఏడాది ఇప్పటికే చాలావరకు సినిమాలన్నీ రిలీజ్ డేట్స్ ఫిక్స్ చేసేసుకున్నాయి. వచ్చే రెండు నెలల్లో రవితేజ 'మాస్ జాతర', తేజ సజ్జా 'మిరాయ్', అనుష్క 'ఘాటీ', పవన్ కల్యాణ్ 'ఓజీ', రిషభ్ శెట్టి 'కాంతార' తదితర చిత్రాలు రాబోతున్నాయి. డిసెంబరులో 'రాజాసాబ్' లైనులో ఉంది. దీంతో కొత్త సినిమాలొచ్చినా సరే అన్ సీజన్‌లోనే రావాల్సి ఉంటుంది. ఇప్పుడు రామ్ చిత్రం కూడా నవంబర్ 28న షెడ్యూల్ చేశారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. అయితే 'ఆంధ్ర కింగ్ తాలుకా' సినిమాకు చిన్న ప్రాబ్లమ్ ఉంది. ఇదొచ్చిన వారానికి 'రాజాసాబ్' రిలీజ్ కానుంది. ఒకవేళ ఇది సంక్రాంతికి వాయిదా పడినా, అదే తేదీకి 'అఖండ 2' రావొచ్చని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ రెండింటిలో ఏది రిలీజైనా సరే రామ్ చిత్రానికి కలెక్షన్స్ పరంగా ఇబ్బంది ఉండొచ్చు. 'ఆంధ్ర కింగ్ తాలుకా' చిత్రం హీరోలని అభిమానించే ఫ్యాన్ బయోపిక్ అని చెప్పారు. ఇందులో భాగ్య శ్రీ హీరోయిన్. అయితే ఈ సినిమా చేస్తున్నప్పుడే రామ్‌భాగ్యశ్రీ ప్రేమలో పడ్డారని, ప్రస్తుతం డేటింగ్ కూడా చేస్తున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.





# మెగాస్టార్‌తో సినిమా..

## డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా

మెగాస్టార్ బర్త్ డే కావడంతో ఫ్యాన్స్ గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. అంతేకాకుండా చిరంజీవి సినిమాల అప్‌డేట్స్ రావడంతో డబుల్ ఎనర్జీతో పుట్టినరోజును ఎంజాయ్ చేస్తున్నారు. విశ్వంభరతో పాటు అనిల్ రావిపూడి మెగాస్టార్ కాంబోలో వస్తోన్న మూవీ టైటిల్‌ను కూడా రివీల్ చేశారు. టైటిల్ గ్లింప్స్‌ను రిలీజ్ చేస్తూ ఫ్యాన్స్‌కు బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న సినిమాకు మన శంకరవరప్రసాద్ గారు అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈవెంట్‌లో డైరెక్టర్ అనిల్ రావిపూడి చిరు గురించి మాట్లాడారు. చిరంజీవి సినిమాల్లో రౌడీ అల్లుడు, ఘరానా మొగుడు అంటే తనకు చాలా ఇష్టమన్నారు. రీ ఎంట్రీలో చిరంజీవి స్వాగ్‌ను చూపించాలకున్నట్లు తెలిపారు. చివరగా నాకు ఆ అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. మెగాస్టార్‌ను అభిమానులు ఎలా చూడాలనుకుంటున్నారో అంతకుమించి ఉంటుందని అనిల్ రావిపూడి ఆసక్తికర కామెంట్స్ చేశారు. వచ్చే ఏడాది సంక్రాంతికి మీకు డబుల్ డోస్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తానని అన్నారు. కాగా.. ఈ చిత్రంలో చిరంజీవికి జంటగా లేడీ సూపర్‌స్టార్ నయనతార నటిస్తోంది. ఈ సినిమా భార్యాభర్తల రిలేషన్‌పై ఆధారంగా ఉంటుందని అనిల్ రావిపూడి గతంలో అన్నారు. దీనిలో 70 శాతం కామెడీ, 30 శాతం ఎమోషనల్ డ్రామా ఉంటుందన్నారు. చిరంజీవిని ఇటీవలి కాలంలో ఎవరూ చూపించని కొత్త లుక్‌లో ప్రజెంట్ చేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. వచ్చే సంక్రాంతి కానుకగా ఈ చిత్రం విడుదల కానుంది.

# బన్నీ- అట్లీ ప్రాజెక్ట్‌పై క్రేజీ అప్డేట్..

## తమిళ స్టార్ క్రేజీ పాత్రలో కనిపించబోతున్నారా?

పాన్ ఇండియా లెవల్‌లో భారీ అంచనాలతో రూపొందుతోన్న అల్లు అర్జున్ అట్లీ కాంబినేషన్ మూవీ పై రోజుకో ఆసక్తికర సమాచారం బయటకి వస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మరో క్రేజీ అప్డేట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హాలీవుడ్ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంలో తమిళ్ నటుడు విజయ్ సేతుపతి కీలక పాత్రలో కనిపించనున్నాడు అని సమాచారం. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతి పెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనున్న ఈ సినిమా హాలీవుడ్ సినిమాలకు పనిచేసిన సాంకేతిక నిపుణులతో రూపొందుతోంది. టైమ్ ట్రావెల్, వారియర్ కాన్సెప్ట్‌ల ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాకు రూ. 800 కోట్ల బడ్జెట్ కేటాయించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తమిళ మీడియా రిపోర్ట్స్ ప్రకారం, ఈ సినిమాలో విజయ్ సేతుపతి విలన్‌గా లేదంటే ఇతర పవర్‌ఫుల్ రోల్‌లోనో కనిపించనున్నారు.

గతంలో అట్లీ దర్శకత్వం వహించిన షారుక్ ఖాన్ చిత్రం జవాన్ లో విజయ్ సేతుపతి విలన్‌గా తనదైన నటనతో బాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అట్లీ – విజయ్ సేతుపతి మధ్య ఉన్న స్నేహం వల్లే ఈ కాంబినేషన్ మరోసారి రిపీట్ అవుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ముంబైలో ఈ సినిమాకు సంబంధించిన వర్క్‌షాప్ కూడా జరిగింది. ఇందులో అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ, మరియు ప్రధాన తారాగణం పాల్గొన్నారు. హీరోయిన్‌గా దీపికా పదుకోన్ ఫిక్స్ కాగా, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న, జాన్వీ కపూర్ వంటి స్టార్ హీరోయిన్లు కూడా కీలక పాత్రల్లో నటించనున్నారని సమాచారం. దీపికా పదుకోన్ డేట్స్ క్లియర్ కావడంతో ఈ చిత్రం నవంబర్ మొదటి వారంలో షూటింగ్ ప్రారంభం కానుంది. 2027లో ఈ సినిమాను గ్రాండ్ గా రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అట్లీ దర్శకత్వంలో వచ్చిన తెరివు, మేర్సల్, బిగిల్ వంటి సినిమాలు కమర్షియల్ గా కూడా విజయం సాధించాయి. అల్లు అర్జున్‌తో తొలిసారిగా చేస్తున్న ఈ పాన్ ఇండియా మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. హాలీవుడ్ టేకింగ్, మల్టీ స్టార్స్ క్యాస్టింగ్, సూపర్ బడ్జెట్ ఈ మూవీ ఇండియన్ సినిమా స్టాండర్డ్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్తుందన్నమాట.

## ఆయన ఒక పవర్ హౌజ్.. అందుకే ఆయనతో

# నటించడం అదృష్టంగా భావిస్తాను..



నందమూరి బాలకృష్ణను చూసినవాళ్లెవరైనా ఆయన ఎనర్జీకి ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్యతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవంగా మిగిలిందని చెబుతూ, “బాలకృష్ణ గారు ఒక వ్యక్తి కాదు... ఓ శక్తి. ఆయన ఒరిజినల్ గా స్క్రీన్ మీద కనిపించేలా నిజ జీవితంలోనూ పవర్ హౌస్ లాంటి వ్యక్తిత్వం కలవారు” అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. తెలుగులో మోస్ట్ అవైటెడ్ మూవీగా వస్తున్న అఖండ 2 కోసం బాలయ్యబోయపాటి శ్రీను మళ్లీ కలిశారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆయన, “బాలయ్య గారి పనితీరు, కష్టపడే తత్వం చాలా మందికి స్ఫూర్తిదాయకం. స్క్రీన్ పైనా, ఆఫ్ స్క్రీన్ పైనా ఆయన ఎనర్జీ అసాధారణం” అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వ శైలిపై ఆది ప్రశంసలు కురిపిస్తూ, “ఆయన డైరెక్షన్‌లో ఓ మ్యాజిక్ ఉంటుంది. బాలయ్యబోయపాటి కాంబినేషన్ అంటేనే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉంటాయి. అలాంటి సినిమా లో నాకూ ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను” అన్నారు. గతంలోనూ బోయపాటి దర్శకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ సారి మరింత బలమైన పాత్ర దక్కిందని వెల్లడించారు ఆది. తనకు విలన్ పాత్రల్లో నటించడంపై ఉన్న ఆసక్తిని వెల్లడించిన ఆది, “విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి పరిమితులు ఉండవు. అవి నటనకు విశేషమైన అవకాశాలు కలిగిస్తాయి. మంచివాడు కాదు, చెడ్డవాడు కాదు, మిడిల్‌లో ఉండే పాత్రలే ఎక్కువ బలాన్నిస్తాయి. అందుకే విలన్ పాత్రలు నాకు ఎక్కువ ఇష్టంగా ఉంటాయి అని అన్నారు. ఇక అఖండ 2 సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయాలని మొదట భావించగా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం వల్ల సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com